https://www.sreechakranews.com

శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 |సంచిక 313 |కర్నూలు|మంగళవారం 26 మార్చి 2024

పేజీలు 8 | వెల రూ.5.00

Published From Kurnool | Vijayawada | Ananthapuram | Kadapa | Chittor | Nellure | Prakasham | East Godavali | West Godavari | Hyderabad



వైసీపీ అరాచకాలకు అడ్డుకట్టా వేస్తా

- మహిళల ఆదాయం రెట్టింపు చేసి చూపిస్తా
- ఆడబిడ్డల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తా
- దేశం గర్వించేలా కుప్పంను తీర్చిదిద్దుతా
- మద్యంతో జగన్ దోపిడీకి పాల్పడ్డారు
- కుప్పం సభలో చంద్రబాబు వెల్లడి

కుప్పం,మార్చి25 (శ్రీచక్ర)
టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే మహిళల ఆదాయం రెట్టింపు చేసి చూపిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. సోమవారం కుప్పంపర్యటనలో భాగంగా ఆయన మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. దేశం గర్వించేలా కుప్పం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని చెప్పారు. వైసీపీ హయాంలో చీకటి వ్యాపారాలు చేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. 'డబ్బుకు కక్కుర్తి పడి విదేశాల నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి అమ్ముకునే పరిస్థితికి వచ్చారు. టీడీపీ హయాంలో అక్రమార్కులు రాష్ట్రంలోకి రావడానికే భయపడ్డారు. అలాంటిది ఈ ప్రభుత్వానికి బాధ్యత ఉందా.? అంటూ నిలదీశారు. అవసరమైతే ఆడబిడ్డల కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తామని చంద్రబాబు తెలిపారు. దేశంలో ఆడబిడ్డల గురించి మాట్లాడిన తొలి పార్టీ టీడీపీ అని.. వారికి ఆస్తిలో సమాన హక్కులు కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. 'తల్లిదండ్రులు ఆస్తి ఇవ్వకపోతే పోరాడి మరీ కోర్టుకు వెళ్లి తెచ్చుకునే హక్కు కల్పించారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, డ్వాక్రా సంఘాల ఏర్పాటుతో మహిళల్లో చైతన్యం తీసుకొచ్చాం. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇవ్వాలని ఆలోచన చేసిందే టీడీపీ. 2 కోట్ల మంది మహిళలకు హామీ ఇస్తున్నా. మహిళల ఆదాయం రెట్టింపు చేస్తాం. జగన్ లా రూ.10 ఇచ్చి రూ.100 లాగడం కాదు.

నంద్యాల జిల్లాలో వైఎస్సార్‌సీపీకి మరో షాక్

షర్మిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన గోకుల్ కృష్ణారెడ్డి

అమర్‌నాథ్ రెడ్డి హత్య దారుణం

వైకాపా నేతలు రెచ్చిపోతున్నారు

సజ్జలపపై ఇసికి ఫిర్యాదు చేసిన అచ్చన్నాయుడు

బిజెపిలో చేరిన గాలి జనార్ధన్ రెడ్డి

పార్టీని విలీనం చూస్తూ ప్రకటన

బెంగళూరు,మార్చి25(శ్రీచక్ర)
మూడోసారి అధికారం దక్కించుకోవాలని బిజెపి..లోక్ సభ ఎన్నికల్లో పక్కా వ్యూహంతో అడుగులేస్తోంది. ఈ క్రమంలో పలువురు ముఖ్య నేతలను పార్టీలో చేర్చుకుంటున్నారు. ఇప్పటికే పలువురు ఇతర పార్టీల నాయకులు బిజెపిలోకి వెళ్లి కండువా కప్పుకున్నారు. తాజాగా కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి సొంత గూటికి వెళ్తున్నట్లు స్పష్టం చేశారు. సోమవారం మల్లేశ్వరంలోని బిజెపి కార్యాల యంలో రాష్ట్ర నేతల సమక్షంలో గాలి జనార్ధన్ రెడ్డి కమలం పార్టీలో చేరబోతున్నానని వెల్లడించారు. కల్యాణ రాజ్య ప్రగతి బిజెపిలో విలీనం చేయనున్నట్లు ఆయన తెలిపారు. తనతోపాటు పార్టీ నేతలంతా బిజెపిలో చేరుతారని చెప్పారు. ఇటీవల ఢిల్లీలో హోంమంత్రి అమిత్ షాని కలిశారు. ఈ సందర్భంగా బిజెపిలో తన పార్టీ విలీన అంశంపై అమిత్ షాతో ఆయన చర్చించినట్లు తెలుస్తోంది.

టిక్కెట్ రాకుండా జగన్ కుట్రలు

బిజెపి నేతలతో కలసి అమలు

నరసాపురం ఎంపి రఘురామ వ్యాఖ్యలు

రేపటి నుంచి 'మేమంతా సిద్ధం'..

బస్సుయాత్ర చేపట్టనున్న సీఎం జగన్

గాల్లో ప్రయాణికుల ప్రాణాలు..

'బోయింగ్' సంచలన నిర్ణయం

న్యూయార్క్:(శ్రీచక్ర) ప్రముఖ ఏవియేషన్ దిగ్గజం బోయింగ్ సంస్థలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ ఏడాది ముగిసే సమయానికి బోయింగ్ సీఈవో పదవి నుంచి డేవ్ కాల్హౌన్ దిగిపోనున్నారు.ఆయనతో పాటు మేలో జరగనున్న వార్షిక సమావేశంలో సంస్థ బోర్డ్ ఛైర?మన్‌గా ఉన్న లారీ కెల్నర్ సైతం రాజీనామా చేయనున్నట్లు బోయింగ్

కేజ్రీవాల్‌కు రూ. 133 కోట్ల ఇచ్చాం

ఖలిస్తాన్ గ్రూప్ నేత సంచలన వ్యాఖ్యలు

ఫోన్ ట్యాపింగ్‌లో పోలీసుల దూకుడు

మాజీ ఇంటిలిజెన్స్ చీఫ్ కోసం వేట

అమెనికాలో ఉన్న మాజీ అధికారి

టిక్కెట్ రాకుండా జగన్ కుట్రలు

అమరావతి,మార్చి25: తాను మరోసారి నరసాపురం నుంచి బరిలోకి దిగాలని భావించిన ఎంపీ రఘురామకృష్ణరాజుకు నిరాశే ఎదురైంది. ఏపీ ఎన్నికల్లో కూటమిలో భాగంగా ఈ సీటును బీజేపీకి కేటాయించగా.. భూపతిరాజు శ్రీనివాసవర్మకు అవకాశం దక్కింది. తనకు దక్కకపోవడంపై ఎంపీ రఘురామ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను తాత్కాలికంగా ఓడిపోయానని, అందుకు కారణం ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ఆరోపించారు. తనకు నరసాపురం టికెట్ రాకుండా అడ్డుకుంటాడని అనుమానం ఉండేదని, ఇప్పుడు అది నిజమైందన్నారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేసిన రఘురామ పలు విషయాలు షేర్ చేసుకున్నారు. గత నాలుగేళ్లుగా తనను జగన్ టార్గెట్ చేశారని, ఇప్పుడు తనకు నరసాపురం ఎంపీ టికెట్ రాకుండా చేశారని ఏపీ సీఎంపై ఆరోపణలు చేశారు.

రాబోయే రోజుల్లో ప్రజాబలంతో, ప్రజల అండతో ప్రతి ఒక్కరితో అడుగులు వేయించి రాజకీయంగా జగన్‌ను అథఃపాతాళానికి తొక్కేయకపోతే తన పేరు రఘురామకృష్ణరాజే కాదన్నారు. ఏపీ బీజేపీ మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు సహకారంతో ఏపీ సీఎం జగన్ తనకు నరసాపురం టికెట్ రాకుండా అడ్డుకున్నారని రఘురామ పదే పదే వ్యాఖ్యానించారు. తాను నరసాపురం నుంచి పోటీ చేస్తానా, వేరే స్థానం చేస్తానా అనేది త్వరలో వెల్లడిస్తామన్నారు. తనను కొన్ని పార్టీలకు దూరం చేయాలని చేసే కుట్రలో జగన్ తాత్కాలికంగా సక్సెస్ అయ్యారని రఘురామ పేర్కొన్నారు. తనకు నరసాపురం టికెట్ రాలేదని ముందే తెలియడంతో అభ్యర్థుల ప్రకటనకు కొంత సమయానికి ముందే సిట్టింగ్ ఎంపీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో జగన్ అనుకున్నది జరగదని, కూటమి విజయం తథ్యమని ఎంపీ రఘురామ అన్నారు. ఆ పార్టీకి ఓటు వేస్తే వైసీపీకి ఓటు వేసినట్లేనని జనాలకు భ్రమ కల్పిస్తున్నారని అభిప్రాయపడ్డారు. గత నాలుగేళ్లుగా వైసీపీ ప్రభుత్వం అవినీతి, అక్రమాలు, అరాచకాలపై పోరాటం చేశాను.. నిజంగా పదవే అనుభవించాలని భావిస్తే... నాలుగేళ్లపాటు ఢిల్లీలో ఉంటూ అజ్ఞాతవాసం గడపాల్సిన అవసరం లేదన్నారు. కొన్ని పార్టీలకు తనను దూరం చేసే ప్రయత్నం చేస్తున్నా, ఆ కుట్రల్ని త్వరలోనే తిప్పి కొడతామన్నారు. తనకు టికెట్ రాకపోవడంపై ఎంతోమంది ఆందోళన చెంది, తనకు ఫోన్లు చేశారని, మెస్సేజ్ చేశారని చెప్పారు. తాత్కాలికంగా తాను వెనకడుకు వేస్తున్నానని, మళ్లీ అంతే వేగంగా ముందడుగులు వేస్తానని ధీమా వ్యక్తం చేశారు. నరసాపురంలో బీజేపీ నేత, కూటమి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మ విజయం సాధించాలని ఆకాంక్షించారు. సీఎం జగన్ గతంలో నన్ను అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో హత్యాయత్నం చేసి విఫలమయ్యారు.

పోలీస్ ఉన్నతాధికారుల సహాయంతో నన్ను లేపేయాలని చూశారు. నియోజకవర్గానికి, సొంత ప్రాంతానికి రాకుండా అడ్డుకున్నారు. జగన్ నన్ను డిస్‌క్వాల్గి÷ చేయాలని చూశారు. అప్పుడు జగన్ కు విజయం దక్కలేదు. కానీ నేడు నాకు నరసాపురం టికెట్ రాకుండా చూడటంలో జగన్ తాత్కాలికంగా విజయం సాధించారు. నా ఓటమిని అంగీకరిస్తున్నాను. చంద్రబాబుతో కలిసి పనిచేయాలన్న ఉద్దేశంతో వేరే ఆలోచనలు చేయడం లేదు. సొంత బాబాయి వివేకా హత్య, అమరావతి రైతులకు చేసిన అన్యాయం లాంటి ఎన్నో చూసిన తరువాతే జగన్‌పై తిరుగుబాటు చేశాను. గత్యంతరం లేని పరిస్థితుల్లో పార్టీలు కొన్ని నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. కానీ ఎన్నికల్లో కూటమి విజయం సాధించి చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారు.

నంద్యాల జిల్లాలో వైఎస్సార్‌సీపీకి మరో షాక్

నంద్యాల,మార్చి25 నంద్యాల జిల్లాలో వైఎస్సార్‌సీపీకి మరో షాక్ తగిలింది. నంద్యాల జడ్పీటీసీ సభ్యుడు గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేశారు. ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ లో చేరారు. గోకుల్ కృష్ణారెడ్డి కి కండువా కప్పి పార్టీలోకి షర్మిల ఆహ్వానించారు.

ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ కోసం ఎంతో కష్టపడి పని చేశానని.. అయినా గుర్తింపు లేదన్నారు. పార్టీ కోసం చేసిన సేవలకు కనీసం మర్యాద కూడా దక్క లేదన్నారు. వైసీపీ తనపై కక్షపూరితంగా వ్యవహరించిందని.. కాంగ్రెస్ లో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. సొంత ఇంటికి వచ్చినట్లు ఉందని కృష్ణారెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్ అభివృద్ధి కోసం కష్టపడతామని.. పార్టీని అధికారంలో తెస్తామని కృష్ణారెడ్డి తెలిపారు. నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి , నంద్యాల జెడ్పీటీసీ గోకుల్ కృష్ణారెడ్డిల మధ్య వర్గపోరు గత కొంతకాలంగా కొనసాగుతోంది. శిల్పా రవి స్థానికేతరుడని.. నంద్యాల టికెట్ తనకే ఇవ్వాలంటూ వైసీపీ పెద్దలను గోకుల్ కోరారు. ఎమ్మెల్యే రవిపై విమర్శలు గుప్పిస్తూ.. హెచ్చరికలు చేయడం చర్చనీయంశంగా మారింది. ఈ క్రమంలో రెండు దశాబ్దాలుగా స్థానికేతరుల కబంధ హస్తాల్లో నలిగిపోతున్న నంద్యాలకు విముక్తి కల్పించాలంటూ గోకుల్ ఇటీవల ఆత్మ గౌరవ ఓదార్పు యాత్రను కూడా చేపట్టారు. అయితే గోకుల్ యాత్రను పోలీసులు అడ్డుకున్నారు.

పోలీసుల తీరుపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అరాచకాలన్నీ బయట పెడతానంటూ ఎమ్మెల్యే రవికి బహిరంగంగా వార్నింగ్ కూడా ఇచ్చారు. అయితే ఓదార్పు యాత్రను అడ్డుకున్నప్పటికీ వెనక్కి తగ్గేదే లే అంటూ అనంతరం గోకుల్ మౌనదీక్షకు పూనుకున్నారు. దీంతో మౌనదీక్షను కూడా భగ్నం చేసేందుకు పోలీసులు ప్రయత్నాలు చేపట్టారు. గోకుల్ స్వగ్రామం భీమవరంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. గ్రామానికి భారీగా పోలీసు బలగాలు చేరుకుంటున్నాయి. మరోవైపు గోకుల్ కార్యాలయం పోలీసుల అధీనంలోకి వెళ్లింది. విషయం తెలిసిన గోకుల్ అభిమానులు భారీగా గ్రామానికి భారీగా చేరుకున్నారు. నంద్యాల – భీమవరం రహదారిలో పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఎలాగానై మౌనదీక్షను అడ్డుకోవాలని పోలీసులు భావిస్తుండగా.. మౌన దీక్ష చేసి తీరుతానని గోకుల్ తేల్చిచెబుతున్నారు. దీంతో నంద్యాలలో టెన్షన్ వాతావరణం నెలకొంది. కాగా... నంద్యాల వైసీపీ జడ్పీటీసీగా ఉన్న గోకుల్ కృష్ణారెడ్డి వచ్చే ఎన్నికలలో నంద్యాల అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్న సంగతి తెలిసిందే. అందుకోసం జనాల్లోకి వెళుతూ.. ఎమ్మెల్యే శిల్పా రవి లక్ష్యంగా విమర్శలు గుప్పిస్తున్నారు.

జనాల్లో సింపతి పొందేందుకు లోకల్, నాన్ లోకల్ అని అంటూ వ్యాఖ్యలు చేస్తున్నారు. మరోవైపు గోకుల్ కృష్ణారెడ్డిని అడ్డుకునేందుకు ఎమ్మెల్యే శిల్పా రవి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. గోకుల్ యాత్ర గురించి సమాచారం అందిన వెంటనే పోలీసులతో బ్రేక్ వేయించినట్లు సమాచారం. దీంతో నంద్యాలలో ఇద్దరు నేతల ఆధిపత్య పోరు తీవ్రస్థాయికి చేరింది. మొత్తానికి గోకుల్ వైఎస్సార్‌సీపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

రేపటి నుంచి 'మేమంతా సిద్ధం'..

అమరావతి,మార్చి25(బుధవారం నుంచి సీఎం వైఎస్ జగన్ బస్సుయాత్ర చేపట్టనున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 'మేమంతా సిద్ధం' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర నిర్వహించనున్నారు. ఈ బస్సు యాత్ర ఇడుపులపాయ నుంచి మొదలై ఇచ్చాపురం వరకు సాగనుంది. ఈ నెల 27న ఇడుపులపాయలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఘాట్ వద్ద ప్రార్థనలు చేసిన అనంతరం మేమంతా సిద్ధం యాత్ర ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి జగన్.. ఉదయం 10.56 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి మధ్యాహ్నం ఇడుపులపాయ చేరుకుంటారు. అక్కడ వైఎస్సార్ ఘాట్ వద్ద ప్రార్థనల అనంతరం నివాళి అర్పించి అక్కడి నుంచి ప్రొద్దుటూరు బయలుదేరుతారు (వయా వేంపల్లి, వీరపునాయునిపల్లె, ఎర్రగుంట్ల) చేరుకుంటారు. సాయంత్రం ప్రొద్దుటూరులో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం అక్కడినుంచి నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డకు (వయా దువ్వూరు, చాగలమర్రి)కు చేరుకుని రాత్రికి బస చేస్తారు.

ఫోన్ ట్యాపింగ్‌లో పోలీసుల దూకుడు

హైదరాబాద్,మార్చి25 తెలుగు రాష్ట్రాల్లోపెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో కీలక విషయం బయటికొస్తోంది. ఇప్పటికే ఈ కేసులో ఎస్ఐబీ డీఎస్పీ ప్రణీత్‌రావు, మరో ఇద్దరు పోలీసు ఉన్నతాధికారులు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రణీత్‌రావు కస్టడీ ద్వారా కీలక విషయాలను రాబట్టడంలో దర్యాప్తు బృందం దూకుడుగా వ్యవహరిస్తోంది. అయితే ఈ వ్యవహారంలో ఏ1 నిందితుడిగా ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు కోసం పోలీసులు వెతకడం మొదలుపెట్టారు. ఆయన అమెరికాలో ఉండటంతో పోలీసులకు ఒకింత కష్టమైంది. తాజాగా అందుతున్న సమాచారం మేరకు ఈ కేసులో బిగ్ అప్డేట్ వచ్చినట్లుగా తెలిసింది. ఈ కేసు వ్యవహారంలో ప్రభాకర్ రావు పోలీసు ఉన్నతాధికారికి టచ్‌లోకి వచ్చినట్లుగా సమాచారం. అమెరికా నుంచి ఓ ఉన్నతాధికారికి ప్రభాకర్ రావు కాల్ చేసినట్లు తెలుస్తోంది. క్యాన్సర్ చికిత్స కోసం తాను అమెరికాకు వచ్చానని.. జూన్ లేదా జులైలో తిరిగి హైదరాబాద్ వస్తానని ఫోన్‌లో చెప్పారని తెలుస్తోంది.

కేజ్రీవాల్‌కు రూ. 133 కోట్ల ఇచ్చాం

న్యూఢిల్లీ,మార్చి25 ఎవరికైనా సమస్యలు అన్నీ ఒక్కసారి చుట్టేస్తాయి. దాన్ని నుంచి బయటపడడం చాలా కష్టం. దాన్ని అధిగమించేలోపు కాలం గడిచిపోతుంది. దాన్ని అధిగమిస్తే.. ఎలాంటి సమస్యలనైనా హ్యాండిల్ చేయవచ్చు. ప్రస్తుతం ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పరిస్థితి కూడా అంతే. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్నారు సీఎం అరవింద్ కేజ్రీవాల్. ఆయనపై సంచలన వ్యాఖ్యలు చేశారు ఖలిస్తాన్ గ్రూప్ నేత గురుపత్వంత్ పన్నూ. ఖలిస్థాన్‌కి చెందిన గ్రూప్‌ల నుంచి దాదాపు రూ. 133.54 కోట్ల రూపాయలను పార్టీ కోసం కేజ్రీవాల్ తీసుకున్నారని ఆరోపించారు. అదీ 2014 నుంచి 2022 మధ్యకాలంలో ఈ తతంగం జరిగిందన్నారు. దీనికి బదులుగా ఢిల్లీ బ్లాస్ట్ కేసులో దోషిగా ఉన్న భుల్లర్‌ను విడుదల చేస్తామని హామీ ఇచ్చారని పన్నూ చెప్పుకొచ్చారు. ఇంతకీ భుల్లర్ ఎవరు? 1993లో ఢిల్లీలో భుల్లర్ చేసిన బాంబు దాడిలో 9 మంది చనిపోగా, 31 మంది గాయపడ్డారు. మరోవైపు ఈడీ కస్టడీలో ఉన్న సీఎం కేజ్రీవాల్ గురించి ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. మద్యం పాలసీ రూపొందించే క్రమంలో ఆయన ఉపయోగించిన ఫోన్ గురించి ఈడీ అధికారులు గుచ్చి గుచ్చి ప్రశ్నించినట్టు తెలుస్తోంది. అయితే ఆ ఫోన్ ఎక్కడుందో తనకు తెలీదంటూ రిప్లై ఇచ్చినట్టు సమాచారం. ఫోన్ గురించి దాదాపు నాలుగు గంటలపాటు ఈడీ ప్రశ్నించినట్టు వార్తలు వస్తున్నాయి.

గాల్లో ప్రయాణికుల ప్రాణాలు.. 'బోయింగ్' సంచలన నిర్ణయం

అధికారికంగా ప్రకటించినట్లు తెలుస్తోంది.

ఈ ఏడాది ప్రారంభంలో అలస్కా ఎయిర్‌లైన్స్‌కు చెందిన 737 మ్యాక్స్ 9 రకం విమానం 177 మంది ప్రయాణికులతో గాల్లో ఉండగా.. డోర్ ప్లగ్ ఊడిపోయింది. ఈ ఘటన ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.అమెరికాలోని పోర్ట్‌లాండ్ నుంచి 171 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఆ విమానం 16వేల అడుగుల ఎత్తుకు చేరగానే ఎడమవైపున తలుపు ఊడిపోయింది. వెంటనే వెనక్కి తిప్పి అత్యవసర ల్యాండింగ్ చేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఆ తర్వాత నుంచి బోయింగ్‌కు చెందిన పలు విమానాల్లో సమస్యలు తలెత్తాయి. దీంతో ప్రపంచ వ్యాప్తంగా బోయింగ్ విమానాలపై, ఆ సంస్థపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ తరుణంలో బోయింగ్ సీఈవో, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు రాజీనామాలు చేస్తున్నట్లు బోయింగ్ ప్రకటించడం చర్చాంశనీయంగా మారింది.

అమర్‌నాథ్ రెడ్డి హత్య దారుణం

అమరావతి,మార్చి25 హిందూపురం జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గంలో గల కూటాలపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త అమర్నాథ్ రెడ్డిని వేట కొడవళ్లతో నరికి చంపారు. ఈ హత్యను టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఖండించారు. వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్‌రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

అధికారం కోల్పోతున్నారన్న అక్కసుతో వైసీపీ రాక్షస మూకలు నరరూప రాక్షసుల్లా ప్రవర్తిస్తున్నారని అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం నాడు టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... జగన్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి ఏపీలో శాంతి భద్రతలు క్షీణించాయని మండిపడ్డారు. కూటాలపల్లిలో టీడీపీ కార్యకర్త అమర్నాథ్ రెడ్డిని వేట కొడవళ్లతో నరికి చంపటం దుర్మార్గమని అన్నారు.

టీడీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నందుకు అమర్నాథ్ రెడ్డి ప్రాణాలు తీయడం దారుణమని చెప్పారు. జగన్ సొంత బాబాయి(వివేకా)ని గొడ్డలితో కిరాతకంగా నరికి చంపారని.. వారిని ఆదర్శంగా తీసుకునే వైసీపీ మూకలు ఈ హత్యలకు తెగబడుతున్నాయని ధ్వజమెత్తారు. అమర్నాథ్ రెడ్డిని చంపిన నిందితులపై పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార మదంతో అరాచకం చేస్తున్న వైసీపీ మూకలకు రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చాక బుద్ధి చెప్పడం ఖాయమని అచ్చెన్నాయుడు హెచ్చరించారు. ఇదిలావుంటే ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై పీ టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఏపీ సీఈవో ముఖేశ్ కుమార్ మీనాకు ఫిర్యాదు చేశారు. సజ్జల ఓ వైసీపీ కార్యకర్తలా విపక్షాలపై విషం చిమ్ముతున్నారని వివరించారు.

మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి విపక్షాలపై ఆరోపణలు చేశారని, ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘన అని ఆరోపిం చారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన సజ్జలపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు కోరారు. ఈ మేరకు సీఈవోకు లేఖ రాశారు.

వైసిపి అరచాకాలకు అడ్డుకట్ట వేస్తా

సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచుతాం. అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 అకౌంట్ లో వేస్తాం' అని హామీ ఇచ్చారు. మహిళలు ఆర్థికంగా పైకి రావాలంటే ఇంటికి 2 ఆవులు ఇవ్వాలనుకున్నా మని.. అప్పుడు దీనిపై అవహేళన చేశారని చంద్రబాబు గుర్తు చేశారు. కుప్పంలో వెయ్యి లీటర్లతో ప్రారంభమైన పాల సేకరణ.. ఇప్పుడు 4 లక్షల లీటర్లకు చేరుకుంది. ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం ఇంటింటికీ మరుగుదొడ్లు కట్టించామని అన్నారు. రాష్ట్రంలో నాసిరకం మద్యం అమ్ముతూ ఆడబిడ్డల మంగళసూత్రాలను వైసీపీ ప్రభుత్వం తెంచేస్తోందని విమర్శించారు. జగన్ పాలనలో రూ.60 మద్యం ధర రూ.200 అయ్యిందని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వస్తే తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందిస్తామని అన్నారు. కుప్పంలో రాళ్లు, మట్టిని కూడా అమ్ముకుంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నది కౌరవ సభ అని.. దానిని గౌరవ సభ చేశాకే మళ్లీ అక్కడ అడుగు పెడతామని అన్నారు. కుప్పంలో లక్ష మెజార్టీ సాధించేందుకు టీడీపీ కార్యకర్తలు కృషి చేయాలని.. అందరిదీ అదే లక్ష్యం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. వైసీపీకీ ఓటు వేయాలని అడిగిన వారికి కర్రు కాల్చి వాత పెట్టాలని ధ్వజమెత్తారు. 75 శాతం ఓట్ల పడేలా కృషి చేయాలని సూచించారు. కుప్పంలో పర్యటన తెలుగుదేశం స్థాపించినప్పటి నుంచి కుప్పంలో తిరుగులేని విజయం సాధిస్తున్నామని చంద్రబాబు అన్నారు. బడుగు, బలహీనవర్గాలే పార్టీకి బలమని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల పర్యటనకు ముందు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం కోసం వచ్చానని చెప్పారు. కుప్పంలో హింస, దోపిడీ రాజకీయాలు చేస్తున్నారని, పుంగనూరు నుంచి వచ్చిన వ్యక్తి దోచుకున్న డబ్బు మొత్తాన్ని కక్కిస్తానని అన్నారు. ఇప్పటిదాకా మీరు నాపై ఏడుసార్లు అభిమానం చూపించారు. కుప్పంలో వైకాపా అభ్యర్థికి ఈసారి డిపాజిట్లు కూడా రాకూడదు. నియోజకవర్గ అభివృద్ధికి వైకాపా ప్రభుత్వం అడ్డుపడింది. కుప్పానికి హంద్రీనీవా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత తెదేపా కూటమి ప్రభుత్వానిది. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రౌడీయిజం చేస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చాక పోలీసులతో వారిని నియంత్రిస్తాం. ఎన్నికలు సజావుగా జరగనివ్వాలని రౌడీలను హెచ్చరిస్తున్నా. తెదేపా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టినా.. జైలు నుంచి బయటికి రాగానే పార్టీ జెండా మోయడం ఆపలేదు. వైకాపా నాయకులు యథేచ్ఛగా గ్రానైట్ వ్యాపారం చేస్తున్నారు. 'కేజీయఫ్' తరహాలో శాంతిపురంలో గ్రానైట్ తవ్వేశారు. ఈసారి కుప్పంలో తెదేపాకు లక్ష మెజార్టీ లక్ష్యం. పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ఇక్కడి నుంచే ప్రారంభిస్తున్నా' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఉద్యోగులకు మళ్లీ పీఆర్సీ ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వానికి భయపడవొద్దని ఉద్యోగస్థులకు ఆయన సూచించారు. ఉద్యోగ సంఘాల నాయకులు ముందుకు రాకుంటే ఉద్యోగస్థులే ముందుకు రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. పోలీసులకు ఎవరూ భయపడవొద్దని అన్నారు. ఇక ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను తాను తీర్చుతానని చంద్రబాబు భరోసారి ఇచ్చారు. ఉద్యోగుల గౌరవాన్ని పెంచుతానని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, హక్కుల కోసం ఉద్యోగులు కృషి చేయాలన్నారు. 'ఉద్యోగస్థులారా.. ఈ రాష్ట్ర భవిష్యత్ కోసం ముందుకు రండి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నాయని జగన్ సర్కారుపై చంద్రబాబు మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి చిత్త శుద్ధితో పనిచేసి ఉంటే రాష్ట్రంలోకి డ్రగ్స్, గంజాయి వచ్చి ఉండేవా? అని ప్రశ్నించారు. డ్రగ్స్‌ను ఈ విధంగా వదిలిపెడితే ఒక జనరేషన్ భవిష్యత్ నాశనం అవుతుందని విచారం వ్యక్తం చేశారు. చాలా మంది జీవితాలు నాశనం అయ్యే పరిస్థితులు చూడాల్సి వస్తుందని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ ఇలాగే కొనసాగితే జాతి మొత్తం నిర్వీర్యం అవుతుందని అన్నారు. నాలుగేళ్లుగా గంజాయికి వ్యతిరేకంగా పోరాడుతున్నాను. గుజరాత్‌లోని ముంద్రా పోర్ట్ నుంచి డ్రగ్స్ వచ్చాయి. విజయవాడ అడ్రస్‌తో వచ్చాయి. వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులకు లింకులు ఉన్నాయని ఆ రోజే నేను చెప్పాను. చర్యలు తీసుకోలేదు కదా.. తెలుగుదేశం ఆఫీస్‌పైనే దాడి చేశారు. మావాళ్లను కొట్టారు. డీజీపీ ఆఫీస్‌కు కూతవేటు దూరంలోనే నేరాలు జరుగుతున్నాయని చంద్రబాబు ఫైర్ అయ్యారు.

కుప్పం నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజారిటీతో టీడీపీని గెలిపించాలని కుప్పం ఓటర్లు లక్ష్యంగా పెట్టుకున్నారని చంద్రబాబు అన్నారు. కుప్పం ప్రజలకు తాను ఎంతో రుణపడి ఉన్నానని ఈ సందర్భంగా చంద్రబాబు అన్నారు. 40 ఏళ్లలో చేసే అభివృద్ధిని ఐదేళ్లలోనే చేసి రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. జగన్ పాలనలో ప్రతి ఒక్కరూ నష్టపోయారని, రాష్ట్రంలో ఏ ఒక్కరికీ రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. పేదలే తన మతం.. కులం అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పేదలు, మంచివాళ్లు ఎక్కడ ఉంటే అక్కడ తాను పోటీ చేస్తానని పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్లలో ఎన్నో హింసా రాజకీయాలు చేశారని వైసీపీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు అన్నం పెట్టే 'అన్నా క్యాంటీన్ల'ను రద్దు చేశారని, కులాలు, మతాలు చూసి ఎన్నికల్లో కొందరు పోటీచేస్తారని విమర్శించారు. ' ఇక నుంచి మీ ఆటలు సాగవు. ఇన్నాళ్లూ పోలీసులను అడ్డం పెట్టుకొని రాజకీయం చేశారు. ఇక నుంచి పోలీసులు ఎన్నికల అధికారులు చెప్పినట్టు చేస్తారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని రౌడీయిజం చేశారు. ఖబర్దార్ జాగ్రత్తగా ఉండండి.. ఎన్నికలను సజావుగా సాగనివ్వండి' అంటూ అధికార పక్షాన్ని చంద్రబాబు హెచ్చరించారు.

'వచ్చే ఐదేళ్లలో కుప్పంను అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటా. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి ఇల్లు నాదే. వై నాట్ 175 అని జగన్ అంటున్నారు. వై నాట్ పులివెందుల.. అని నేను పిలుపునిస్తున్నా. రాష్ట్ర విభజన తర్వాత ఒంటిమిట్టను నేనే అభివృద్ధి చేశా. ఆ తర్వాత దాని చుట్టుపక్కల భూముల రేట్లు పెరిగాయి. రికార్డులు మార్చేసి పేదవాళ్ల భూములు లాక్కుంటున్నారు. వైకాపా నేతల వేధింపుల వల్లే సుబ్బారావు కుటుంబం చనిపోయింది. ఆయన కుమార్తెకు భరోసా ఇచ్చా. భూమి అప్పగిస్తామని చెప్పా. భూముల కోసం ఎన్ఆర్ఐను వేధించారు. మన భూమి, స్థలాలను కాపాడుకునేందుకు ఇన్ని బాధలు పడాలా? నంద్యాలలో అబ్దుల్ సలాం ఎంతో మనోవేదనతో చనిపోయాడు. అరాచకాలకు అడ్డుకట్టవేయాలంటే తెదేపా అధికారంలోకి రావాలి' అని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణెళి తెదేపా, భాజపా, జనసేన పార్టీల అజెండా అని చంద్రబాబు అన్నారు. 'రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సాయం అవసరం. ఈసారి 160 అసెంబ్లీ, 24 లోక్‌సభ స్థానాలు గెలవాలి. మేం అధికారంలోకి వచ్చాక రూ.4వేల పింఛను ఇంటివద్దకే తెచ్చి ఇస్తాం. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లను కాపాడింది మన పార్టీయే. వక్ఫ్ బోర్డు ఆస్తులు రక్షించాం. ప్రతి నియోజకవర్గానికి ప్రణాళిక తయారు చేసి అభివృద్ధి చేస్తాం' అని చంద్రబాబు అన్నారు. చంద్రబాబు రెండు రోజుల పాటు కుప్పంలో పర్యటించనున్నారు. సోమవారం ఉదయం కుప్పం చేరుకున్న ఆయనకు టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన కొత్తపేటలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం, పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందించి వేదాశీర్వచనం అందించారు.

వాల్మీకి విగ్రహం నిర్మాణానికి రూ. 20 వేలు విరాళం

పెద్దకడబూరు మార్చి 25 (శ్రీచక్ర) :
పెద్దకడబూరు మండల పరిధిలోని ముచ్చిగిరి గ్రామంలో వాల్మీకి మరియు కురువ సంఘం ఆధ్వరంలో వాల్మీకి విగ్రహం నిర్మాణానికి మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి, ఆయన సోదరుడు టీడీపీ యువనేత రామకృష్ణారెడ్డి సోమవారం పెద్దలకు రూ. 20 వేలు విరాళంగా అందజేశారు. వాల్మీకీ, కురువ సోదరుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి, కురువ సంఘం నాయకులు దుబ్బ అంజనయ్య, నాగప్ప, ఈరన్న, బసవ, బుడప్ప, మహదేవ, లింగన్న, మూకయ్య, బ్రహ్మయ్య, చుక్కయ్య, ఉసేని, వీరాంజిని, నర్సప్ప, బుడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

యువత భవిష్యత్తు మార్చేందుకు అవకాశం ఇవ్వాలి

లికర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్

కర్నూలు, మార్చి 25(శ్రీచక్ర):
కర్నూలు యువత భవిష్యత్తు మార్చేందుకు రానున్న ఎన్నికల్లో తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ యువతను కోరారు. సోమవారం నగరంలోని కొత్తపేట ప్రాంతానికి చెందిన యువకులు జె.ఎం బ్రదర్స్ ఆధ్వర్యంలో హనీఫ్ ఖాన్, తదితరులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం సత్యం గౌడ్ ఆధ్వర్యంలో బంగారుపేట యువకులు టిడిపిలో చేరారు. అనంతరం 49వ వార్డుకు చెందిన రామ్మూర్తి, కౌశిక్, ఉదయ్ ఆధ్వర్యంలో యువకులు టిడిపిలో చేరారు. మౌర్య ఇన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో టిజి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే యువతకు భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ ప్రభుత్వంలో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని చెప్పారు. కర్నూలు ప్రజల కోసం తాను స్వయంగా 6 గ్యారెంటీలు రూపొందించినట్లు చెప్పారు. ఐదేళ్లలో వీటిని అమలుచేస్తానన్నారు. యువత కోసం ఫ్యాక్టరీలు తెస్తానని హామీ ఇచ్చారు. పెరిగిపోయిన నిత్యవసర వస్తువుల ధరలు, కరెంటు చార్జీలు, పన్నులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు చూస్తున్నామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ధరలు నియంత్రణలో ఉంటాయని భరోసా ఇచ్చారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేయకుండా సొంత రాష్ట్రంలోనే పని చేసుకునే పరిస్థితులు ఉంటాయన్నారు. యువత భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ గ్యారెంటీ ఇస్తుందన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతోనే తాను రాజకీయాల్లో ఉన్నానని టి.జి భరత్ తెలిపారు. అంతకుముందు 9, 11 వార్డులకు చెందిన పలువురు గౌస్ ఆధ్వర్యంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. టి.జి భరత్ గెలుపు కోసం కష్టపడతామన్నారు. పార్టీ చేరికల కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్కీటూ గోపి, తదితరులు పాల్గొన్నారు.

వాలంటరీలను చూస్తే చంద్రబాబు గుండెల్లో రైళ్లు..

ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

మంత్రాలయం, మార్చి 25,(శ్రీచక్ర) : వాలంటరీలను చూస్తే చంద్రబాబు తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులకు గుండెల్లో రైళ్లు పరుగెడుగు తున్నాయని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగరెడ్డి అన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా ఏపీలో సీఎం వైఎస్. జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన వలంటీర్ల వ్యవస్థ లో ప్రజలకు అందించిన సేవలు మరవలేనివని ఆయన అన్నారు. సోమవారం సాయంత్రం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఓటమి భయంతోనే వాలంటీర్లపై చంద్రబాబునాయుడు, ఆ పార్టీ నేతలతో పాటు దత్తపుత్రుడి నోట్లో నుంచి కించ పరిచే మాటలు వినపడుతున్నయని అన్నారు. వాలంటీర్లు రూ.5వేల గౌరవ వేతనంతో సమాజంలో నిస్వార్థంగా సేవ చేస్తున్నారు. కోవిడ్ మహమ్మారి టైంలో ఆ రోజు తెలుగుదేశం పార్టీ నేతలు వాళ్ల హాయిగా నిద్రపోతూ ఇళ్లకే పరిమితమైతే... ఇదే వాలంటీర్లు రాష్ట్ర వ్యాప్తంగా గడప గడపకూ సేవలందించారు. జన్మభూమి కమిటీల వలే కాకుండా నేరుగా వయస్సు మళ్లిన వాళ్లకు ఇంటిదగ్గరకే వెళ్లి తలుపుకట్టి పెన్షన్ అందించడం, కోవిడ్ లాంటి మహమ్మారి సమయంలో కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలందించిన వాలంటీర్లును స్లీపర్‌సెల్స్‌తో పోల్చడం అత్యంత దారుణం. వాలంటీర్లపై అత్యంత నీచమైన వ్యాఖ్యలు చేసిన తెలుగుదేశం పార్టీ నేతలు తమ వ్యాఖ్యలను కచ్చితంగా వెనక్కితీసుకోవడంతో పాటు వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి డిమాండ్ చేశారు.

మీ ఓటే ఐదేళ్ల భవిష్యత్

శ్రీరామ్ నగర్‌లో టీజీ భరత్ భరోసా యాత్ర

కర్నూలు, మార్చి 25(శ్రీచక్ర):
ఒక్క ఓటు ఐదేళ్ల భవిష్యత్‌ను నిర్ణయిస్తుందని.. అందుకే నిస్వార్థంగా పనిచేసే ప్రజా నాయకుడిని ఎన్నుకోవాలని కర్నూల్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ సూచించారు. సోమవారం శ్రీరామ్ నగర్‌లో టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ప్రజలను కలిసి సమస్యలు తెలుసుకొని వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేయాలని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ప్రజలకు మెరుగైన పాలన అందుతుందన్నారు. సరైన నాయకుడు లేకపోతే ప్రజలకు ఇబ్బందులు ఉంటాయన్నారు. కర్నూలులో ఏ వీధికి వెళ్లినా తన తండ్రి టీజీ వెంకటేశ్ చేసిన అభివృద్ధి కచ్చితంగా కనిపిస్తుందన్నారు. అదేమాదిరిగా సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చిన తనను ప్రజలంతా గెలిపించాలని కోరారు. తాను రూపొందించిన 6 గ్యారెంటీలు అమలు చేయడం వల్ల కర్నూలు రూపురేఖలు మారిపోతాయన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తారని పేర్కొన్నారు. ఏపీకి చంద్రబాబు, కర్నూలుకు తాను అవసరమని.. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గున్నామార్క్, ఆర్జా రామకృష్ణ, అజయ్, ఉదయ్ భాస్కర్, దాస్, మల్కల్, బాస్కర్, భరత్, ప్రేమ్, వర్ధన్, వినయ్, జుబేర్, మణి, ప్రదీప్, జనసేన నాయకులు పవన్, రమేష్, చందు, పండు, తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాంసంగా.. ఉత్సాహంగా హెూలీ..

మంత్రాలయం, మార్చి 25,(శ్రీచక్ర) : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో యువకులు ,చిన్నారులు హెూలీ పండుగ సంబరాలను ఉల్లాసంగా.. ఉత్సాహంగా జరుపుకున్నారు. సోమవారం హెూలీ సందర్భంగా మంత్రాలయంలోని రామ చంద్ర నగర్, సుజయీంద్ర నగర్, రాఘవేంద్ర పురం, పాత ఊరిలో యువత, మహిళలు రంగులు జల్లుకుంటూ వివిధ వేషధారణలు వేసుకుని డప్పు కొడుతూ హెూలీ వసంతోత్సవం జరుపుకున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో కూడా హెూలీ మహెూత్సవం సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల తుంగభద్ర నది లో నీరు లేక పోవడంతో, నీటి కొరత కారణంగా చాలా మంది హెూలీ సంబరాలకు దూరంగా వుండవలసి వచ్చింది.

సత్యముకంటే పరమ పదము లేదు

అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం



కర్నూలు, మార్చి 25(శ్రీచక్ర):
వేయి అశ్వమేధయాగాల ఫలితం ఒక ప్రక్కనూ ఒక్క సత్యాన్ని ఒక ప్రక్కనూ పెట్టి తూచితే గౌరవాన్ని బట్టి సత్యం వైపే మొగ్గు చూపుతుందని, సర్వ తీర్థాలు సేవించినా, వేదాలన్నీ వల్లించినా సత్యంతో సమానంకావని, అన్ని ధర్మాలకు సత్యమే గొప్పదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలం, శకునాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ప్రాంగణం నందు ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని వారు ప్రసంగించారు. వేదపండితులు ఎ. మనోహర శర్మ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగం రాధిక, ఎంపిటిసి వై.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు ఆరవీటి రమేశ్ శ్రేష్టి, కె.రామసుబ్బారెడ్డి, కె.రామి రెడ్డి, బి.ప్రతాప్ రెడ్డి, కన్నమడకల బాలగంగాధర రెడ్డి, ఇ. రామాంజనేయులు గౌడ్, బలిజ రాచప్ప, శ్రీవారి సేవకులు ఇ.గోవర్ధన్ గౌడ్, బి.మురళీధర రెడ్డి, జి.బాల వీరారెడ్డి, జి. శ్రీనివాసులు రెడ్డి, వి.రమణయ్య, బొగ్గురపు వెంకటేశ్వర్లు, దాసరి మధనమోహన్, వి. వెంకటేశ్వర్లుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

శ్రమదానంతో డ్రైనేజీ పూడిక తీత పనులు

పెద్దకడబూరు, మార్చి 25 (శ్రీచక్ర) : పెద్దకడబూరు గ్రామం లోని కురువ వీధిలో డ్రైనేజీ పూడికను గ్రామ పంచాయతీ పట్టించుకోక పోవడంతో కాలనీవాసులే సోమవారం శ్రమదా నంతో డ్రైనేజీ పూడిక తీత పనులు చేశారు. తమ కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పలుమార్లు విన్నవించినా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేశారని, చేసేదిలేక తామే చెత్తాచెదారంతో నిండిపోయిన డ్రైనేజీల పూడికను శ్రమ దానంతో శుభ్రం చేసుకున్నామని కాలనీవాసులు వాపోయారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ తమ కాలనీపై చిన్నచూపు విడనాడాలని విజ్ఞప్తి చేశారు.

గుడ్ ఫ్రైడేను పురస్కరించుకొని బైబిల్ పఠనం ప్రారంభం

పెద్దకడబూరు, మార్చి 25 (శ్రీచక్ర) :
పెద్దకడబూరు గ్రామంలోని సీఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు ఆధ్వర్యంలో యూత్ కమిటీ సహకారంతో సోమవారం సీఎస్ఐ చర్చి ఆవరణలో గుడ్ ఫ్రైడే పండుగను పురస్కరించుకుని బైబిల్ పఠనం సోమవారం ప్రారంభమయింది. పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు ప్రత్యేక ప్రార్థనతో యూత్ కమిటీ సభ్యులు బైబిల్ పఠనాన్ని ఆదికాండం నుండి మొదలు పెట్టారు. గత కొన్నేళ్లుగా సీఎస్ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే పండుగ సందర్భంగా బైబిల్ మొత్తాన్ని పఠనం చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగానే ఈ ఏడాది కూడా బైబిల్ పఠనం ప్రారంభించారు. వచ్చే శుక్రవారం అనగా గుడ్ ఫ్రైడే రోజు మధ్యాహ్నం లోగా బైబిల్ పఠనం ఆదికాండం నుండి కొత్త నిబంధన గ్రంథంలోని ప్రకటన గ్రంథం వరకు పూర్తిగా పఠనం గావిస్తారని పాస్టర్ ముత్తు మనోహర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కోశాధికారి నీలాంబరం, సండే స్కూల్ డైరెక్టర్ సంసోను, యూత్ కమిటీ డైరెక్టర్ మేకల రాజు, కోశాధికారి మంచోది రాజు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ఆంధ్రా అంటే .. గంజాయి..డ్రగ్స్ గా మారింది..!

-ఉమ్మడి టీడీపీ అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి

మంత్రాలయం, మార్చి 25,(శ్రీచక్ర) : వైయస్ జగన్ ప్రభుత్వంలో ఆంధ్ర ప్రదేశ్ అంటే గంజాయి, డ్రగ్స్ కు మారుపేరు గా దేశ నలుమూలల్లో వినబడుతుందని మంత్రాలయం నియోజకవర్గం ఉమ్మడి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆరోపించారు . సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మన చంద్రబాబు పాలనలో ఆంధ్ర రాష్ట్రంలో అనంతపురం జిల్లాలో కియా, కర్నూలు జిల్లాలో సోలార్, చిత్తూరు లో ఎలాక్ట్రానిక్స్, విశాఖ కు ఐటీ కంపెనీలు, గోదావరి జిల్లాలకు ఆక్వా వంటివి గుర్తొచ్చేవని, ఇప్పుడు జగన్ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా మన మార్చేసి రాష్ట్ర వినాశనానికి ముందడుగు వేసినట్లు కనిపిస్తోందని దుయ్యబట్టారు. మొన్నటి రోజున వైజాగ్ లో 25వేల కిలోల గంజాయి దొరకడం, యువత ను డ్రగ్స్ బానిసగా చేసి రానున్న ఎన్నికల్లో ఏదో సాదిద్దాం అనుకుంటున్న జగన్ ను ఈ సారి ఓడించడం ఖాయం, ఆంధ్ర ప్రదేశ్ నుకాపాడుకోవడం ఖచ్చితం అని రాఘవేంద్ర రెడ్డి అన్నారు.

పౌర్ణమికి సందర్భంగా చల్లా రాజగోపాల్ అన్నదానం..!

ప్రొద్దుటూరు, మార్చి 25(శ్రీచక్ర): ప్రొద్దుటూరు పట్టణంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ చిన్నమ్మ తల్లి, పెద్దమ్మ తల్లి చెట్టు వద్ద ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఫాల్గుణ మాస పౌర్ణమి సందర్భంగా
స్థానిక మైదుకూరు రోడ్డులోని టూ టౌన్ బైపాస్ వద్ద గల శ్రీశ్రీశ్రీ చిన్నమ్మ తల్లి పెద్దమ్మతల్లి చెట్టు వద్ద రాష్ట్ర బీసీ నాయకులు ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్ షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో మంచి నాణ్యమైన బెల్లం పాయసం, స్వీట్, కరివేపాకు రైస్, వైట్ రైస్, పప్పు, పెరుగు అన్నం, టమోటా పచ్చడి దాదాపు 400 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. సాధారణంగా ప్రతి శనివారం పట్టణంలోని మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియేటర్ వద్ద, అలాగే కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం జరిగేది.

అయితే వేసవి కాలంలో ఫాల్గుణ మాసం సందర్భంగా వచ్చే పౌర్ణమి రోజున చిన్నమ్మ, పెద్దమ్మ దేవతల వద్ద భక్తులకు అన్న వితరణ చేయడం జరిగిందని చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. భక్తులతో ఆ చుట్టుపక్కల వారు భోజనం చేయడం జరిగిందన్నారు. ఇలాగా అన్నదానం చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి శనివారం చేసే అన్నదానం కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, చల్లా మనోహర్ యాదవ్, శ్రీనివాసులు, బంగి శివప్రసాద్, సీతంపల్లి రమణ, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్,రామయ్య గౌడ్.ఈశ్వర్ రెడ్డి.ఏసునాథ్ రెడ్డి. టైలర్ ప్రసాద్, చింతల రాఘవేంద్ర యాదవ్, జయచంద్ర యాదవ్, పూల భాష, గంగాధర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

30 వ వార్డు నందు ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

ప్రొద్దుటూరు, మార్చి 25, (శ్రీచక్ర):
ప్రొద్దుటూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, వారి సతీమణి, కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు నేతృత్వంలో, 30వ వార్డు కౌన్సిలర్ మీగడ దీప్తి, ఇంచార్జి మీగడ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపలో అందిన జగనన్న సంక్షేమ పథకాలతో 30 వ వార్డు ప్రజలు అపూర్వ ఆదరణ చూపించారని, మళ్లీ వైసీపీనే గెలిపించుకుంటామని ఏకపక్షంగా తెలిపారని వివరించారు. 30 వ వార్డులో రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి మరొకమారు తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా అవినాష్ రెడ్డిని, సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు పాతకోట బంగారు ముని రెడ్డి, సి.ఎస్. ఖాజా మోహిద్దీన్, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కిరెడ్డి పవన్ రెడ్డి, జడ్పీటీసీ జేష్టాదీ శారద, వైసీపీ నాయకులు పాతకోట బలరామిరెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఉగ్ర గెలుపు ఖాయం

ఆరెకొండ సురేష్.

పామూరు మార్చి 25 శ్రీ చక్ర.
భారతీయ జనతా పార్టీ కనిగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఆరెకొండ సురేష్ బాబు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపుకు బీజేపీ నాయకులు కార్యకర్తలతో పాటు వివిధ హిందూ సంఘాలు
వివిధ క్షేత్రాల సభ్యులు ప్రతి ఒక్కరూ కూటమి అభ్యర్థి గెలుపుకి కృషి చేయాలని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో 400 పైచిలుకు పార్లమెంటు స్థానాలు లక్ష్యంగా పెట్టుకున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ ఎన్ డి ఏ కి ఓటు వేసి ప్రధానమంత్రి కి అండగా నిలబడాలన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు వెనకబడిన ప్రాంతం మన కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నిలుపుకోవాలంటే అన్ని వర్గాల ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి మరియు ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట రాఘవ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

సమాజ్వాది పార్టీ కొండేపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా వంగేపురపు కార్తీక్ రాజు ఎంపిక

ఒంగోలు మార్చి 25 (శ్రీ చక్ర) సమాజ్వాద్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం కడప జిల్లాలోని , జిల్లా పార్టీ కార్యాలయం లో , ఆంధ్రప్రదేశ్లో జరగ బోయే ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల ఎంపిక జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏపీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జివర్యులు జగదీష్ యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు మరియు జాతీయ నాయ కులు మధు యాదవ్ అభ్యర్థులను ,ఎంపిక చేసినారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో సమాజ్వాది పార్టీ పోటీ బలంగా ఉంటుందని, పార్టీలో ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మరియు మైనార్టీ వర్గాలకు సముచిత స్థానం, కల్పిస్తామని తెలియజేశారు. వంగేపురపు కార్తీక్ రాజు మాట్లాడుతూ సామాన్య వ్యక్తి నైన నాకు కొండేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందుకుగాను, సమాజ్వాది పార్టీ జాతీయ అధ్యక్షులు భావి ప్రధాని అఖిలేష్ యాదవ్ కి మరియు రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు కి మధు యాదవ్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

వైసిపి పార్టీ ఇచ్చిన సంక్షేమం చేసిన అభివృద్ధే బలం

– ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, మార్చి 25, (శ్రీచక్ర):
వైసిపి పార్టీ ఇచ్చిన సంక్షేమం చేసిన అభివృద్ధిని చూసి వైసిపి ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తెస్తారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం 30వ వార్డులో ఎన్నికల ప్రచారం అనంతరం ఆయన మాట్లాడుతూ 30 వ వార్డు లో ఎన్నికల ప్రచారం సందర్భంగా వార్డు ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఖచ్చితంగా గెలిపిస్తామని తెలుపుతున్నారని, ప్రొద్దుటూరులో కూడా పెద్ద మెజారిటీతో గెలుస్తామని, తాను చేసిన అభివృద్ధి తనకు అదనపు బలమని వివరించారు. తమ పార్టీ గెలుపు పై తమకు స్పష్టత ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ సహాయ పడిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అన్నారు. తమ ప్రభుత్వం ప్రతి ఒక్క వార్డులో అభివృద్ధి చేసిందని, ప్రతి పేదవారికి ఇళ్లు, సంక్షేమ పథకాలతో ఆదుకుందన్నారు. తాను చెప్పిన విధంగా ప్రతిపక్ష అభ్యర్థి ప్రజలకు చెప్పగలరా అని ప్రశ్నించారు. గడిచిన 5 సంవత్సరాల కాలంలో ఏం చేశారో చెప్పి ఓటు అడుగాలని తెలిపారు. తనను పదేపదే అవినీతి పరుడని పేర్కొనే ప్రతిపక్షాలు వారు అవినీతి చేయలేదని తెలిపాలన్నారు. వైసీపీ జెండా ప్రతి ఒక్కరికీ మేలు చేసిందని తాను ప్రజలను ఓటు అడుగుతున్నానని వివరించారు.

పొంగూరు నారాయణతో ఆకుపాటి భేటీ

గంటపాటు కొనసాగిన సుదీర్ఘ రాజకీయ విశ్లేషణ

రాష్ట్రంలో కూటమి అభ్యర్థులు విజయ డంకా మోగిస్తారు.

పొంగూరు నారాయణ. ఆకుపాటి వెంకటేష్. పామూరు మార్చి 25 శ్రీ చక్ర.రాష్ట్ర మాజీ మంత్రి నెల్లూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పొంగూరు నారాయణ ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా సన్మానించిన పామూరు పట్టణ రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య సుమారు గంటపాటు రాజకీయ విశ్లేషణ కొనసాగింది. భేటీ అనంతరం నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. నెల్లూరు జిల్లాను క్లీన్ స్వీప్ చేయబోతున్నామని అన్నారు. నెల్లూరు ఎంపీ, నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని ప్రతి అసెంబ్లీ స్థానం కూటమి అభ్యర్థులు గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

మత్తుమందులతో యువత భవిష్యత్తు నాశనం

ప్రొద్దుటూరు, మార్చి 25, (శ్రీచక్ర): మత్తుమందులతో యువత భవిష్యత్తు వైసిపి ప్రభుత్వం నాశనం చేస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు నంద్యాల కొండారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని వారి కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ డ్రగ్ మాఫియా యువతభవిత చిదిమేస్తున్నారని విమర్శించారు. ఇటీవల వైజాగ్ లో దొరికిన మాదకద్రవ్యాల కేసులో సంబంధం వున్న కూనం పూర్ణచంద్రరావు వైసిపి సీనియర్ నాయకుడని, కూనం కుటుంభం మొత్తం వైసిపి వ్యవస్థాపక సభ్యులే అని, వీరితో పాటు వైసీపీ ముఖ్య నాయకులు విజయసాయిరెడ్డి
బ్రెజిల్ దేశాధ్యక్షుడికి ట్వీట్ చేశారని, ఈ మాదకద్రవ్యాలు కూడా బ్రెజిల్ నుండే వచ్చాయని వివరించారు. ఈ కేసులో వైసీపీ ప్రమేయం లేకుంటే
సిబిఐ అధికారుల విధులకు ఏపీ ఉన్నతాధికారులు ఎందుకు ఆటంకాలు కల్పించారో తెలపాలన్నారు. తెలుగుదేశం అధికారంలో పెట్టుబడులు ఆకర్షణలో నెంబర్ 1లో ఉన్న ఏపీని జగన్ రెడ్డి గంజాయి డ్రగ్మాఫియా లో నెంబర్ 1 చేసాడని విమర్శించారు. గతంలో ప్రతిపక్ష ఎమ్మెల్యే గా, ప్రస్తుతం అధికార పార్టీ ఎమ్మెల్యే గా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేసిన అఅభివృద్ధిని తెలిపితే తాము కూడా గతంలో 25 సంవత్సరాల వరదరాజులరెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, యువ నాయకులు బచ్చల వీరప్రతాప్, మాజీ శివాలయం ఛైర్మన్ పల్లా శంకర్ నారాయణ, నాయకులు చీమల రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ డాక్టర్ సుగుణవతమ్మ ను మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ అభ్యర్థి దద్దాల

కనిగిరి మార్చి 25(శ్రీచక్ర) కనిగిరి పట్టణంలోని ప్రముఖ సీనియర్ డాక్టర్ సుగుణవతమ్మ ను కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు
ఈ కార్యక్రమంలో పి డి సి సి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి సుగుణవతమ్మ కుమారుడు వాసు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న మాటే మా బాట

దద్దాలను గెలిపించి అసెంబ్లీకి పంపడమే మా ధ్యేయం.

యాదాల వెంకట సాయికిరణ్.
షేక్ గయాజ్.
కోటపాటి రవికుమార్ రెడ్డి.
షేక్ చాంద్ బాషా (బుజ్జి భాయ్)

పామూరు మార్చి 25 శ్రీ చక్ర. జగనన్న మాటే మాకు శిరోధార్యం అని, దద్దాల నారాయణ యాదవ్ ను ఎమ్మెల్యేగా గెలిపించి శాసనసభకు పంపడమే మా ధ్యేయం అని స్పష్టం చేసిన పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, కల్లూరి రామిరెడ్డి, షేక్ చాంద్ బాషా బుజ్జి బాయ్, షేక్ గయాజ్ లు. పట్టణంలో వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది. రాచూరి వారి బజారు నుంచి ప్రారంభమైన ఎన్నికల ప్రచారం తూర్పు వీధి, ఆకులవీధి లో నాయకులు గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి, రాబోవు ఎన్నికల్లో మరొకసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిచి వైసిపి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు సూచించారు .కనిగిరి నుంచి యువకుడు, సౌమ్యుడు, నిగర్వి దద్దాల నారాయణ యాదవ్ ను గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా ఇద్దామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఇర్రి కృష్ణారెడ్డి, వైభవ్ రవి,యాట రాఘవేంద్ర, వార్డు సభ్యులు షేక్ నాయబ్ రసూల్, షేక్ సలీం, శ్రీరామ్ శ్రీనివాసులు, మాదిరెడ్డి నారాయణరెడ్డి, వీరనారాయణరెడ్డి, చల్లా సుబ్బారావు, గాయకవాడ సుభాషిని, పద్మ, పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు

యర్రగొండపాలెం మార్చి 25(శ్రీచక్ర): దోర్నాల మండలం ఐనముక్కల వద్ద గ్రామస్థుల రాస్తోరోకో. త్రాగునీటి సమస్య తీర్చాలంటూ కర్నూలు – గుంటూరు రహదారిపై రాస్తారోకోకు దిగిన ఎస్సీ కాలనీ మహిళలు, చిన్నారులు.ఖాళీ బిందెలతో రహదారిపై బైఠాయించి నిరసన – భారీగా నిలిచిన వాహనాలు.గత పది రోజులు గా నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ గ్రామస్థుల ఆవేదన...!!

భారీగా రేషన్ బియ్యం పట్టివేత

యర్రగొండపాలెం మార్చి 25(శ్రీచక్ర): త్రిపురాంతకం మండలంరాజుపాలెం గ్రామంలో రహదారి పక్కన ఉన్న రైస్ మిల్లుపై విజిలెన్స్ అధికారులు దాడులు.దాడులలో సుమారుగా 756 బస్తాల అక్రమ రేషన్ బియ్యం బస్తాల స్వాదీనం.వీటిని సివిల్ సప్లయ్ అధికారులకు స్వాదీనం చేసిన విజిలెన్స్ అధికారులు.వారిపై కేసు నమోదు చేసిన పోలీస్ శాఖ

మర్రి చెట్టు లాంటి వైసీపీ నీడలో మనందరం సేదతీరుతున్నాం

చెట్టుకొమ్మలు ఎవరు నరికిన నష్టం అందరం అనుభవించాల్సిందే.

మనం అనుభవించే అధికారం పార్టీ మనకు ఇచ్చినదే అని అందరూ గుర్తించాలి.

మండలంలో ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాము.

చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి.

పామూరు మార్చి 25 శ్రీ చక్ర.
మర్రి చెట్టు లాంటి నీడలో మనందరం సేద తీరుతున్నామని, మర్రి చెట్టు కొమ్మ ఏ ఒక్కరు నరికిన నష్టం అందరం అనుభవించాల్సి వస్తుందని, ముఖ్యంగా మనం అనుభవించే పదవులు పార్టీ మనకు ఇచ్చింది అన్న విషయం ఎవరు మరవకూడదని రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, కనిగిరి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి అన్నారు.
సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయం నందు మండల కన్వీనర్ గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ, మండల స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగసాని మాట్లాడుతూ ప్రతి సామాజిక వర్గాన్ని, ప్రతి వ్యక్తిని కలుపుకొని పోకుండా, వాళ్లదేముంది వీళ్ళదేముంది అనే ధోరణిలో నాయకులు ప్రవర్తించడం సరికాదని అన్నారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేశామని, ఎంతో డబ్బు ఖర్చు చేశానని, మండలంలో ఏ ఒక్కరిని తక్కువ చేసి చూడలేదని ఆయన అన్నారు. కార్యకర్తకి నష్టం జరిగితే ఒప్పుకునే మనస్తత్వం నాకు లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. కలిసికట్టుగా దద్దాల నారాయణ యాదవ్ ని గెలిపించి, జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆయన స్పష్టం చేశారు. పలువురు మండల స్థాయి నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే కొంత నష్టం జరిగిందని, ఇప్పటినుంచి అయినా పార్టీ బలోపేతానికి, అందరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి, ఎవరు స్థాయిలో వాళ్లు పని చేసి పార్టీకి మండలంలో



పూర్వ వైభవాన్ని తీసుకొద్దామని వారందరూ ముక్తకంఠంతో అన్నారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ దద్దాల నారాయణ యాదవ్ ను నియమించింది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేది ఎవరు మరువద్దని, ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని, ముఖ్యంగా చింతలచెరువు అండగా ఉంటాడని మీరందరూ విశ్వసించాలని ఆయన సూచించారు. చిన్న కుటుంబం నుంచి వచ్చిన దద్దాల నారాయణ యాదవ్ ను మనందరం పెద్ద మనసు చేసుకొని, మన కుటుంబ సభ్యుడిగా అతనిని భావించి అతని గెలిపించి అసెంబ్లీకి పంపుదామని అన్నారు. మనందరం సమిష్టిగా కృషిచేసి దద్దాలను గెలిపిస్తామని నమ్మకంతోనే ముఖ్యమంత్రి ఆయనకు సీటు కేటాయించడం జరిగిందని ఇందులో ఎటువంటి అపోహలకు తావు లేదని ఆయన స్పష్టం చేశారు. మనస్పర్ధలు విడనాడండి, పార్టీ విజయానికి కంకణ బద్ధులై జగనన్న సైనికులై నిలవండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉగ్ర గెలుపే మన లక్ష్యం కావాలి – దారపనేని పిలుపు

పామూరు మార్చి 25 శ్రీ చక్ర.
కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో జరిగిన నాగర్పమ్మ కొలుపుల్లో దారపనేని మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపే మన లక్ష్యం కావాలని అందుకు అందరం కలిసికట్టుగా పనిచేసి అఖండ మెజారిటీ సాధించేందుకు కృషి చేయాలని కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ కోరారు. మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ నాగారప్పమ్మ దేవస్థానంలో అద్దంకి కొండయ్య, సతీమణి మాలకొండమ్మ కుమారుడు మహేంద్ర, మనోజ్, సోదరుడు మాజీ గ్రామపంచాయతీ సభ్యుడు అద్దంకి మాల్యాద్రి, మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం కొలుపులు నిర్వహించారు. అద్దంకి వారు నాగారపమ్మ కొలుపులకు ముఖ్యఅతిథిగా పాల్గొని దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం నిర్వాహకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పంచాయతీ పరిధిలోని గ్రామాలకు చెందిన ప్రొద్దుటూరు, మైదుకూరు, కడప, అనంతపురం, విజయవాడ, గుంటూరు తదితర ప్రాంతాల నుండి సొంత గ్రామాల పంచాయతీలోకి వచ్చిన వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అభివృద్ధికి పెద్ద పీట వేస్తారని అలాంటి సమర్థవంతమైన



నాయకుడిని మనం అందరం ఏకతాటి పైన నిలబడి రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తు మీద ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించుకొని మన ప్రాంత అభివృద్ధికి పాటుపడదామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు చెనికల మాల కొండయ్య,దారపనని రాజేంద్రప్రసాద్, గడ్డం వెంకటరత్నం, కావిటి సుబ్బయ్య, పోకా నాయుడు, ఫిష్ రంతుల్లా,యరసింగు రాయుడు, గ్రామ మాజీ ఉపసర్పంచి అద్దంకి బాల నాగయ్య, మాజీ నీటి సంఘం అధ్యక్షులు అద్దంకి మాల్యాద్రి, అద్దంకి కొండయ్య, మిరియం గురవయ్య, నాగమల్లేశ్వరరావు, ఇండ్ల చెరువు లక్ష్మయ్య, అద్దంకి కోటయ్య, నాగేశ్వరరావు, చెనికల పెద్ద మాల కొండయ్య, గడిపూడి వెంకటేశ్వర్లు, తిరుపాలు, ఇర్ల జంగమయ్య, చిరయ్య, బండారు వెంగయ్య,అద్దంకి బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు

మాగుంట రాఘవ రెడ్డి విజ్ఞప్తి

ఒంగోలు మార్చి25(శ్రీ చక్ర)ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున ఒక సీనియర్ పార్లమెంటు సభ్యులు ఉండిన యెడల మన రాష్ట్ర,జిల్లా అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కేంద్రం నుండి నిధులు రాబట్టడడంతోపాటు,కేంద్ర పథకాలు రాష్ట్రంలో సమర్ధవంతంగా నిర్వహిస్తారనే అభిప్రాయంతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అభిప్రాయపడి...ఈ పర్యాయం ఒంగోలు పార్లమెంటు సభ్యునిగా సీనియరు పార్లమెంటు సభ్యులైన మాగుంట శ్రీనివాసులురెడ్డి పోటీచేయిస్తే రాష్ట్రానికి మంచి ప్రయోజం కలుగుతుందనే అభిప్రాయం తెలియజేసినందున,ఒంగోలు పార్లమెంటు నియోజవర్గం మరియు రాష్ట్ర అభివృద్ధి దృష్ట్యా... ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలలో..తెలుగుదేశం పార్టీ తరపున ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా మా నాన్న మాగుంట శ్రీనివాసులురెడ్డి పోటీ చేస్తారని తెలియజేయుచున్నాను. కనుక,తెలుగుదేశం,బీ.జే.పి. మరియు జనసేన పార్టీల శ్రేణులు,ప్రజలు,మాగుంట అభిమానులు మా నాన్న విజయానికి కృషి చేయవలసినదిగా కోరుచున్నాను. ఎప్పటిలాగే నేను యువతకు,నాయకులకు మరియు ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ ఒంగోలు పార్లమెంటు వినూత్న అభివృద్ధికి మరియు యువకుల ఆశయాలకు అనుగుణంగా నా వంతు కృషి ఎల్లప్పుడు మీతో కొనసాగిస్తాను.ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ ప్రజా సేవలో మాగుంట కుటుంబం ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉంటుందని తెలియజేస్తున్నాను

శ్రీరామవరం గ్రామంలో మా ఊరు సిద్ధం పాదయాత్ర

దెందులూరు మార్చి 25 (శ్రీచక్ర)శ్రీరామవరం గ్రామంలో నేను సిద్ధం మా ఊరు సిద్ధం కార్యక్రమం లో బాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కామిరెడ్డి నాని గడపగడపకు వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత శ్రీరామవరం గ్రామంలో అభివృద్ధి పథంలో నడిపించడం జరిగిందని, 6 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేశామని, కులం మతం, పార్టీ అనే భేదాలు లేకుండా 10 కోట్ల రూపాయలు వివిధ సంక్షేమ పథకాల రూపంలో నేరుగా గ్రామ ప్రజల బ్యాంక్ అకౌంట్ లో జమ చేశామని స్పష్టం చేశారు. మేము గ్రామం కి ఇది చేశాం అని ఇంటి ఇంటికి వెళ్ళి చెప్పే దమ్ము ధైర్యం మాకు ఉందని, టిడిపి ప్రభుత్వం లో గ్రామం లో ఏమి చేసారో చెప్పాలని సవాల్ విసిరారు.

ఎన్నికల చెక్ పోస్ట్ ని పర్యవేక్షించిన

ఐటీడీఏ పిఓ సూర్య తేజలి

జీలుగుమిల్లి మార్చి 25 (శ్రీచక్ర) : ఏలూరు జిల్లా పోలవరం నియోజవర్గం జీలుగుమిల్లి మండల కేంద్రం రాబోయే ఎన్నికల వేళ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సరిహద్దు జీలుగుమిల్లి తాటాకులగూడెం గ్రామంలో ఎలక్షన్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. చెక్ పోస్ట్ వద్ద ముమ్మరంగా తనిఖీలును పర్యవేక్షించిన ఐటీడీఏ పీఓ సూర్య తేజ ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపెట్టె వస్తువుల అక్రమ రవాణా కి అడ్డుకట్ట వేసేందుకు చర్యలు ముమ్మరం చేశామని తెలిపారు.

ఆపదలో ఉన్నవారికి వెంకటగిరి సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

కోట మార్చి 25 (శ్రీ చక్ర): అర్హులై ఉండి ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి తమ వంతు వెంకటగిరి సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం చేయడానికి కృషి చేస్తానని కోట ఎంపీటీసీ, సచివాలయాల మండల కోఆర్డినేటర్,వెంకటగిరి సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్.మొఖీన్ భాష అన్నారు.ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని శ్యామసుందరపురం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఎస్ధాని

భాష భార్య జరీనా అనారోగ్యంతో ఉండడంతో ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలను ఆర్థిక సాయం అందించడం జరిగింది.అనంతరం షేక్.మొఖీన్ భాష మాట్లాడుతూ గతంలో కూడా వెంకటగిరి సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని గుర్తు చేస్తూ అందులో భాగంగానే ఆటో డ్రైవర్ ఎస్ధాని భార్య జరీనాకు ఆర్థిక సాయం అందించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ యూనియన్ సభ్యులు, ముస్లిం సోదరులు షరీఫ్ సాహెబ్,ఇలియాజ్ భాష అబ్దుల్లా,అమీర్ భాష, ఆన్సర్ భాష తదితరులు ఉన్నారు.

వెజ్జు యశ్వంత్ నాయుడు కు ఐఐటి జేఈఈ అడ్వాన్స్ లో 9000 ర్యాంక్

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్కారం.



భీమడోలు మార్చి 25(శ్రీచక్ర) కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అనేదానికి పాతూరు కుర్రాడు ఆదర్శంగా నిలిచాడు.మండలంలోని సూరప్పగూడెం పంచాయతీ పాతూరు గ్రామానికి చెందిన యశ్వంత్ నాయుడు ఐఐటి జేఈఈ అడ్వాన్స్ లో ఆల్ ఇండియా 9000 ర్యాంకు సాధించారు.వెజ్జు నాగేశ్వరరావు రేవతి దేవి దంపతుల కుమారుడు ఈ అరుదైన గౌరవాన్ని పొందడం తన తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యశ్వంత్ నాయుడు మాట్లాడుతూ తను మధ్యతరగతి కుటుంబంలో జన్మించి పట్టుదల కృషితో ఈ ర్యాంకు సాధించానని చెప్పారు. తన పుట్టిన గ్రామానికి సేవ చేస్తానని చెప్పారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల సెక్రెటరీ ఆడబాల శ్రీనివాసరావు అధ్యక్షతన యశ్వంత్ నాయుడు ను ఘనంగా దృశ్యాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెజ్జు బాలాజీ నాయుడు, వెజ్జు హరియ్య, వెజ్జు అన్నవరం , వెజ్జు రాంబాబు, మానస స్కూల్ ప్రిన్సిపల్ రవీంద్ర, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థకు చెందిన మండల చైర్మన్ గుళ్ల నూకరాజు, జిల్లా కోఆర్డినేటర్ రామిశెట్టి గంగాధరరావు, మండల కన్వీనర్ పంచకర్ల సత్యనారాయణ, కోశాధికారి గుళ్ల అప్పారావు, కో చైర్మన్ రుద్రపాక దుర్గా మల్లికార్జున ప్రసాద్, జాయింట్ సెక్రటరీ అల్లాడ ప్రసాద్ రావు, పూర్వపు అధ్యక్షులు గంధం వెంకట్రావు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్, ఇంకా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు పర్యటన పై చర్చ

నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి తో చర్చించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్ తదితరులు

నెల్లూరు బ్యూరో మార్చి 25

(శ్రీ చక్ర) ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చంచల బాబు యాదవ్ సోమవారం నాడు నెల్లూరు పట్టణంలోని విపిఆర్ నివాసంలో నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ను పలు విషయాలు చర్చించుటకు కలవడం జరిగింది. అనంతరం జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై ఉదయగిరి నియోజక వర్గం లోని పార్టీ పరిస్థితిపై చర్చించారు. అలాగే మార్చి 29వ తారీఖున ఉదయగిరి నియోజకవర్గంలో వింజమూరు మండలంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఉన్నందున ఆ కార్యక్ర మం పై తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని అందుకు అవసరమైనటువంటి కార్యాచరణ రూపొందించి ప్రజల్లోకి విస్తృతంగా బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని వెళ్ళాలని అలాగే మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేయాలని అందుకు నియోజకవర్గ నుంచి భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి, ఎల్ సి రమణారెడ్డి, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం

అన్ని గ్రామాల నుంచి నాయకులు కార్యకర్తలు తరలి రావాలి

మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకార్

ఉదయగిరి /కొండాపురం మార్చి 25 (శ్రీ చక్ర) కొండాపురం మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకార్ మాట్లాడుతూ మంగళవారం నాడు అనగా 26వ తేదీ ఉదయం 9:00 గంటలకు, మన తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ అధ్యక్షతన బొమ్మరాజుచెరువు గ్రామంలో గల తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు శంఖారావం ఆన్లైన్ ప్రోగ్రాం, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మరియు వివిధ టిడిపి పార్టీ కార్యక్రమాలు గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు. అందువలన బూత్ ఇన్చార్జిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, జనసేన, భాజపా మండల పార్టీ అధ్యక్షులు అన్ని గ్రామ పంచాయతీలో గల ముఖ్య నాయకులు, ప్రతి ఒక్కరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశం అనంతరం భోజన సదుపాయం కూడా ఉందని అన్నారు.

గాలాయగూడెంలో అయ్యప్పస్వామికి జనసేన నాయకుల పూజలు



దెందులూరు మార్చి 25(శ్రీచక్ర) గాలాయగూడెంలోని శ్రీ దాసాంజనేయస్వామి ఆలయంలో అయ్యప్పస్వామికి దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొఠారు ఆదిశేషు కొఠారు లక్ష్మీ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు దెందులూరు నియోజకవర్గం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కొటారు ఆదిశేషు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ దాసాంజనేయ ఆలయ కమిటీ సభ్యులు కొఠారు ఆదిశేషు, లక్ష్మీలను శాలువాతో సత్కరించారు.

దెందులూరు టిడిపికి భారీ ఝలక్

టిడిపి నుండి వైయస్ఆర్సీపీలో చేరిన సుమారు 50 కుటుంబాలు

కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే కొఠారు

దెందులూరు మార్చి 25(శ్రీచక్ర)ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో వైయస్ఆర్సీపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాభివృద్ధికి మరియు దెందులూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై పెదపాడు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి సమక్షంలో సర్పంచ్ కడిమి పద్మావతి గోవర్ధన్ ఆధ్వర్యంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సందర్భంగా ఎమ్మెల్యే గారు చేరిన వారందరికీ కండువాలు కప్పి వైయస్ఆర్సీపీ లోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ , %రూవీజ% చైర్మన్ అప్పన కనకదుర్గ ప్రసాద్ , ఎంపీపీ శ్రీమతి బత్తుల రత్నకుమారి , ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చినవెంకన్న సేవలో హైకోర్టు న్యాయమూర్తి

ద్వారకాతిరుమల.25(శ్రీచక్ర.చినవెంకన్న క్షేత్రాన్ని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ .టి. మల్లికార్జునరావు సోమవారం సందర్శించారు. కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు ముందుగా దేవస్థానం అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన శ్రీవారు, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో అర్చకులు, పండితులు ఆయనకు శ్రీవారి శేషవస్త్రాన్ని కప్పి, వేద ఆశీర్వచనాన్ని పలికారు. ఆ తరువాత ఆలయ డిప్యూటీ ఈవో బాబురావు.స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు

సంపాదకీయం

ఎన్నికల ప్రచారంలో ఇక రాజధాని రగడ !

మనకు గుండెకాయ ఎలాంటిదో రాజధాని అన్నది కూడా అలాంటిదే. వెసలుబాటు కోసం కాలానుగుణంగా అక్కడో(చోట, ఇక్కడో చోట రాజధాని పెట్టుకుని కార్యకలాపాలు నడుపుకుని ఉండవచ్చు. కాన రాజధాని మాత్రం ఒక్కటే అన్నది గుర్తించాలి. ఏ దేశానికైనా..అలాగే ఏ రాష్ట్రానికైనా ఒకే రాజధాని ఉండాలి. ఉంటుంది కూడా..ఎక్కడో ఒకచోట అవకాశాలను బట్టి అదికూడా వాతావరణాల కారణంగా రెండో రాజధాని ని కేవలం సమావేశాల కోసం ఏర్పాటు చేసుకుంటారు. రాజధాని అంటే అది గుండెకాయ లాంటిది. కానీ ఖర్మమేంటో కానీ ఎపికి ఇప్పుడు రాజధాని అన్నది లేకుండా పోయింది. అదే ఇప్పుడు ఎన్నికల్లో ప్రధాన ఎజెండా కాబోతున్నది. దీనిని ఎన్‌డిఎ కూటమి బలంగా చాటబోతున్నది. గత ఐదేళ్లలో సిఎం జగన్ రాజధాని అన్నది లేకుండా పాలన చేశారు. మూడు రాజధానులు అంటూ నాన్చారు. జగన్‌కు అనేక ఆలోచనలు ఉండవచ్చు. కానీ అవన్నీ అభివృద్ధిక దోహదం చేసేవిగా ఉండాలి. అలాచేసివుంటే ఇవాళ జగన్ నాయకత్వం మరింత బలోపేతం అయ్యేది. రాజధాని తాను అనుకున్నట్లుగా విశాఖకు తరలించి, కేంద్రంతో మాట్లాడుకుని దానినే రాజధాని చేసినా మంచి పేరు వచ్చి ఉండేది. కానీ ఆలాకూడా చేయలేదు. ఐదేళ్లుగా అమరావతి రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించు కోలేదు. పోలీస్ జులుంతో వారిని అణచి వేశారు. ఇప్పుడు వారంతా ఎన్నికల్లో పాల్గొనేందుకు తమ అమరావతి ఉద్యమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారు. ఓ వైపు అమరావతినే కొనసాగించాలని భూములు ఇచ్చిన రైతులు ఐదేళ్లుగా చేస్తున్న ఆందోళనకు విరామం ప్రకటించారు. గత ఐదేళ్లలో సిఎం జగన్ అడుగడుగునా నిబంధనల పేరుతో వారి ఆందోళనలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. పాదయాత్రలను చేసిన సిఎం జగన్ ఆనాటి సంగతులను మరచి రైతులను అడ్డుకున్న తీరు దారుణం కాక మరోటి కాదు. అలాగే రాజధానిపై రైతులు ఆవేదనను అర్థం చేసుకుని తప్పులు సరిదిద్దుకోవాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించింది. ఈ క్రమంలో కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం చోద్యం చూస్తోంది. ఇది రాష్ట్ర వ్యవహారంగా చెప్పి తప్పించు కుంది. అంతో ఇంతో రాజధాని కోసం కృషి చేసిన టిడిపిని అదేపనిగా విమర్శించడమే లక్ష్యంగా మంత్రులు, సిఎం పనిగా పెట్టుకున్నారు. అమరావతి ఉద్యమాన్ని టిడిపి నడిపిస్తున్న ఉద్యమంగా చూపి తప్పించుకున్నారు. ఈ వ్యవహారం రేపటి ఎన్నికల్లో తప్పకుండా ప్రభావం చూపుతుందనడంలో సందేహం లేదు. అధికారంలోకి వచ్చిన జగన్ మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకుని వచ్చి..తాను పట్టిన ఎపికి మూడు రాజధానులంటూ నిప్పు రాజేశారు. ఈ క్రమంలో ఏపీ రాజధాని విభజన వ్యవహారం చిచ్చు రాజేసింది.నిజానికి విశాఖపై మక్కువతోనే ఈ తతంగం అంతా నడిపించారన్నది సుస్పష్టం. మూడు రాజధానులు చేస్తున్నాం అన్న ప్రకటన చూసి అంతా ముక్కున వేలేసుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యవహారంలో వైసిపి అభాసు పాలయ్యింది.

సిఎం జగన్ తీరును తప్పు పట్టారు. మూడు ప్రాంతాలకు న్యాయం చేస్తాం అంటూ రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న మాటలు చూసి నవ్వుకున్నారు. ఏ ప్రాంతానికి అయినా న్యాయం చేయడం వేరు..రాజధాని ఒక్కటే ఉండడం వేరన్న స్పృహలో వైకాపా నేతలు కాని, నాయకుల కానీ లేకుండాపోయింది. నిజానికి రాజధాని ఏర్పాటు... అభివృద్ధి యావత్తూ దానిచుట్టూ పరిభ్రమించాలి. నిరుద్యోగులకు బాసటగా నిలవాలి. కానీ ఎపిలో వైకాపా అధికారంలోకి రాగానే రాజధాని విషయంలో గందరగోళం రేపింది. దీంతో రెండేళ్లుగా దీనిపై ఆందోళనలు..కోర్టులు.. నాయకుల చుట్టూ వ్యవహారం తిరుగుతూ సమస్య మరింత జటిలంగా మారింది. ఈ క్రమంలో కేంద్రం కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించింది.. అయోధ్య రామాలయ సమస్య తీరినా ..ఈ సమస్య తీరేలా కనిపించలేదు.

రాజధాని ఒక్కటే...అది విశాఖ మాత్రమేనని వైసీపీ ప్రభుత్వం నిర్ణయించినా అదికూడా నెరవేర్చుకోలేక పోయింది. విశాఖపట్నాన్నే పూర్తి స్థాయి రాజధానిగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి, ఆ పని చేసినా బగుండేది. కానీ అలా కాకుండా తప్పించుకునేందుకు మూడు రాజధానులు అంటూ మెలికలు పెట్టి కాలయాపన చేసింది. విపక్షంపై దుమ్మెత్తి పోసి కాలం గడిపింది. దీనికి ఎన్నికల్లో సమాధానం చెప్పేందుకు స్పష్టమైన కారణం లేదు. రాయలసీమకు న్యాయ రాజధాని ఇచ్చేశామని, కర్నూలులో అది ఉంటుందని చెప్పుకున్నారు. అలాగే అమరావతిని అక్కడే ఉంచుతున్నాం.. దాని అభివృద్ధికి ఢోకా లేదన్నారు. అమరావతిని కదపట్లేదు అంటూ ప్రభుత్వం చెబుతున్న మాటలు కేవలం మాటల గారడిగానే.. మాయ మాటలుగానే మిగిలిపోయాయి. నిజానికి ఈ మూడు రాజధానుల ముచ్చట వెనక పెద్ద మతలబు ఉండివుంటుంది. అందుకే తాను పట్టిన కుందేటికి మూడే కొమ్ములు అన్న చందంగా మూడురాజధానుల వ్యవహారం నడిపించారు. ఈ మొత్తం వ్యవహారంలో ప్రజలు మాత్రమే గందరగోళానికి గురయ్యారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును సాకుగా చూపి ప్రజామద్దతు మాకే ఉంది..ఏమైనా చేస్తాం.. చెల్లుతుం దన్న భావనలో పాలకులు ఐదేళ్ల పాటు కాలయాపన చేశారు. దీనికి వారిచ్చే సమాధానం ప్రజలు ఆమోదించేదిగా లేదు. పేరుకు మూడు రాజధానులని చెబుతున్నప్పటికీ... అభివృద్ధి వికేంద్రీకరణ అని చెబుతున్నప్పటికీ.... రాజధానిని విశాఖకు మార్చాలన్నది ప్రభుత్వ ధృడ సంకల్పంగా మేరకు అయినా సాగివుంటే మంచి ఫలితం వచ్చేది.

సముద్రతీరం కలిగి, ఇప్పటికే అభివృద్ధి చెందిన విశాఖకు తొలినాళ్లలోనే రాజధాని తరలించివుంటే ఈ ఐదేళ్ల విశ్శాఖ రాజధాని హంగులను సంతరించుకుని ఉండేది. రాజధాని విశాఖ అంటే వ్యతిరేకత వస్తుంది కాబట్టే.. మూడు రాజధానులు అనే మాటను ప్రభుత్వం తెరపైకి తీసుకుని వచ్చిందని కొందరు చెబుతున్నారు. ప్రభుత్వం సృష్టించిన అమోయమయ సునామిలో పడి ఇప్పుడు రాజకీయ నేతలు విమర్శలు ప్రతి విమర్శలు చేస్తున్నారు. బిజెపి,టిడిపి,కాంగ్రెస్, కమ్యూనిస్టులు అంతా కూడా అమరావతిని తరలించవద్దని ప్రజలకు మద్దతుగా పోరాడాయి.

క్రైస్తవులకు ప్రత్యేకంగా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల పోస్టర్ విడుదల చేసిన గూడూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ పాల్గొన్న రాష్ట్ర టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఈటె స్వామి దాస్

గూడూరు, మార్చి 25(శ్రీ చక్ర):
రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు ఊరందూరు సురేంద్ర బాబు, తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ ల ఆధ్వర్యంలో గూడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ లో క్రైస్తవ సమాజం పట్ల తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి నిబద్ధత, క్రైస్తవులకు ప్రత్యేకంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు పోస్టర్ ను విడుదల చేసే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గూడూరు మాజీ ఎమ్మెల్యే,ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ మరియు రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఈటె స్వామిదాస్ లు పాల్గొని పోస్టర్ విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ, గతంలో క్రైస్తవ స్మశాన వాటికలు కానీ చర్చిలు కానీ కమ్యూనిటీ భవనాలకు కానీ విధులు మంజూరు చేసి చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేశారని, అలాగే క్రైస్తవ మైనారిటీల కొరకు రుణాలు మంజూరు చేశారని, క్రైస్తవుడని చెప్పుకుంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి వాటన్నిటినీ రద్దుచేసి క్రైస్తవుల సంక్షేమాన్ని విస్మరించారని అన్నారుతెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు యువ గళం పాదయాత్రకు సూళ్లూరుపేట నియోజకవర్గానికి విచ్చేసినప్పుడు క్రైస్తవులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేయగా గూడూరు నియోజకవర్గం నుండి వందల సంఖ్యలో దైవ సేవకులు, క్రైస్తవ సోదరులు తరలి వెళ్లి క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినప్పుడు ఆయన స్పందించి మీ సమస్యలన్నిటినీ చంద్రబాబు తో చర్చించి మీకు ప్రత్యేకంగా మానిఫెస్టో విడుదల చేస్తానని హామీ ఇవ్వడం, ఆయన క్రైస్తవుల కొరకు ప్రత్యేకంగా విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలలో గూడూరు నియోజకవర్గం నుండి వారి దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు ఉండడం సంతోషదాయకమని, అందుకు నారా లోకేష్ బాబు కి చంద్రబాబు నాయుడు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నానని అన్నారు నేను మునిసిపల్ చైర్మన్ గా ఉన్నప్పటినుండి క్రైస్తవులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటున్నానని , చర్చి నిర్మాణాల విషయంలో కానీ క్రైస్తవుల మీటింగ్లు విషయంలో కానీ నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తూనే ఉన్నానని, గూడూరు స్మశాన వాటికను కూడా ఎంపీ నిధులతో సగం ప్రహరీ గోడ నిర్మించామని, మరల అధికారంలోకి రాగానే పూర్తిగా ప్రహరీ గోడ నిర్మిస్తామని , ఎల్లప్పుడూ మీ వాడిగా మీ కుటుంబంలో ఒకడిగా మెలిగే నన్ను మీ ప్రార్థనలో జ్ఞాపకం చేసుకొని మీరందరూ కలిసికట్టుగా నన్ను ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని కోరుకుంటున్నానని అలాగే తెలుగుదేశం పార్టీకి చంద్రబాబు నాయుడు కి పూర్తి మద్దతును తెలియజేసి అండగా నిలవాలని ఆయన ఈ సమావేశానికి విచ్చేసిన దైవ సేవకులను, క్రైస్తవ సోదరులను ఉద్దేశించి మాట్లాడారు రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఈటె స్వామిదాస్ మాట్లాడుతూ కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ క్రైస్తవులకు చేసింది ఏమీ లేదని గతంలో బిజెపితో పొత్తు ఉన్నప్పుడు కూడా తెలుగుదేశం పార్టీ క్రైస్తవ సమాజం పట్ల పూర్తి నిబద్ధతతో వ్యవహరించిందని క్రైస్తవులకు పూర్తి అండదండలుగా తెలుగుదేశం పార్టీ నిలిచిందని గుర్తు చేశారు. క్రైస్తవుల పై ఎలాంటి దాడులు జరగకుండా కఠిన చర్యలు చేపట్టామని క్రైస్తవులు అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు విడుదల చేసి వారి సంక్షేమానికి చంద్రబాబు నాయుడు గారు పాటు పడ్డారన్నారు ఈరోజు చంద్రబాబు నాయుడు క్రైస్తవులకు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో పాస్టర్లకు గుర్తింపు కార్డులు ఇస్తామని, పాస్టర్లకు ఇచ్చే గౌరవ వేతనం కొనసాగిస్తామని , అర్హత కలిగిన పాస్టర్లను గుర్తింపు కార్డు అను సంధానం చేసి పేద పాస్టర్ లందరికీ గౌరవ వేతనం ఇస్తామని, మైనారిటీ కార్పొరేషన్ నుండి క్రైస్తవులను వేరుచేసి క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి ప్రత్యేక నిధులు కేటాయించి క్రైస్తవుల అభివృద్ధికి పాటు పడతామని, స్మశాన వాటిక లకు కమ్యూనిటీ భవనాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని, చర్చిల నిర్మాణానికి దామాషా పద్ధతిలో ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తామని, దైవ సేవ పట్ల ఆసక్తి కలిగి హైదరాబాదు చెన్నై తదితర ప్రాంతాల కెళ్ళి బైబిల్ కాలేజీలో చేరి పాస్టర్ ట్రైనింగ్ చేయాలని ఆసక్తి ఉన్నా కానీ చేయలేని ఆర్థిక స్తోమత లేని వారి కొరకు ఆంధ్ర రాష్ట్రంలో అవసరమైన దగ్గర థియోలాజికల్ బైబిల్ కాలేజీలు ఏర్పాటు చేసి దైవ సేవకు ఆసక్తి కలిగిన వారికి పాస్టర్ ట్రైనింగును ఉచితంగా అందజేస్తామని ప్రకటించారని, క్రైస్తవులకు ప్రత్యేకంగా ఇంత మంచి సూపర్ సిక్స్ పథకాలు తన మేనిఫెస్టోలో ప్రకటించినందుకు చంద్రబాబు నాయుడు కి లోకేష్ బాబు కి హృదయపూర్వక ప్రత్యేక వందనాలు తెలియజేస్తున్నామన్నారు ఇంకా పలువురు క్రైస్తవ నాయకులు క్రైస్తవుల సంక్షేమానికి అభివృద్ధికి ప్రత్యేకంగా మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించినందుకు తెలుగుదేశం పార్టీకి చంద్రబాబు నాయుడు కి లోకేష్ బాబు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు ఊరందూరు సురేంద్రబాబు, తిరుపతి పార్లమెంటు క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ కార్యదర్శి బక్కా రత్న శేఖర్, గూడూరు పట్టణ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు వేల్పుల ప్రభుదాస్ గూడూరు మండల క్రిస్టియన్ సెల్ కార్యదర్శి డేవిడ్, గూడూరు నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ కార్యదర్శి ధన్యాసి విజయకుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి వంగపూరి నాగరాజు, దైవ సేవకులు జయరాజ్, రమేష్, ఈశ్వరయ్య, నియోజకవర్గ ఐటీడీపీ సభ్యులు విక్రమ్ అశోక్ పల్లి కోటేశ్వరరావు , వేల్పుల రమేష్ కుమార్, పలువురు దైవ సేవకులు మరియు క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

వైద్యారోగ్య శాఖలో పెండింగ్ పోస్టుల భర్తీకి కసరత్తు

హైదరాబాద్: వైద్యారోగ్యశాఖలో పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పోస్టుల భర్తీ కోసం కసరత్తు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల ఇన్‌ఛార్జ్ డీఎంఈగా వాణీదేవి నియామకంపై స్పందించిన హైకోర్టు పూర్తిస్థాయి డీఎంఈని నియమించాలని ఆదేశించింది .దీంతో త్వరలోనే డీఎంఈ సహా డీపీఏ, డీసీహెచ్, కమిషనర్, టీవీవీపీ పోస్టులను భర్తీ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి వైద్యారోగ్యశాఖలో పలు కీలక పోస్టులను భర్తీ చేయకుండా ఇన్‌ఛార్జ్‌లతోనే ప్రభుత్వం నెట్టుకువస్తోంది. డీఎంఈ కేటగిరీలో డా. రమేశ్‌రెడ్డిని అప్పటి ప్రభుత్వం నియమించగా పలువురు హైకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్‌లపై విచారణ జరిపిన కోర్టు ఇచ్చిన ఆదేశాలతో 2023లో పూర్తి స్థాయి డీఎంఈ పోస్టును ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే, ఆ స్థానాన్ని ఇప్పటి వరకు భర్తీ చేయలేదు. ఈ పోస్టు భర్తీ కోసం రేవంత్ సర్కార్ ఫిబ్రవరి 6న డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీని (డీపీసీ) ఏర్పాటు చేసింది. ఆ కమిటీ సీనియర్ జాబితాను తయారు చేసినప్పటికీ.. ఎన్నికల కోడ్ కారణంగా నియామకాన్ని చేపట్టలేదు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత వైద్యారోగ్యశాఖలో నియామకాలు చేపట్టనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

తిరుపతి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావు కు ఘన స్వాగతం

గూడూరు, మార్చి 25(శ్రీ చక్ర)
ఇటీవల బిజెపి పార్టీలో చేరి తిరుపతి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన వెలగపల్లి వరప్రసాదరావు నేడు గూడూరు కు వచ్చిన సందర్భంగా వెలగపల్లి అభిమానులు భారీ ఎత్తున చిల్లకూరు బైపాస్ వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా గూడూరు నియోజకవర్గానికి అనేక అభివృద్ధి పనులు చేశానని అన్నారు. నా పైన నమ్మకంతో నన్ను బిజెపి పార్టీలోకి చేర్చుకొని నాకు తిరుపతి ఎంపీ సీటు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని బిజెపి పార్టీ నా పైన నమ్మకంతో నన్ను అభ్యర్థిగా నిలబెట్టిన క్రమంలో నేను తిరుపతి పార్లమెంటరీ పరిధిలోని అన్ని నియోజకవర్గాల గెలుపునకు అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అలాగే నేడు నేను గూడూరు కి వస్తున్న సందర్భంగా నా అభిమానులు నాకు సాదర స్వాగతం పలకడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఆయనకు స్వాగతం పలికిన వారిలో దుగ్గన వినీష్ యాదవ్ మరియు ఇతర అనుచరులు పాల్గొన్నారు.

తిరుపతి ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ వరప్రసాదరావు

గూడూరు, మార్చి 26(శ్రీ చక్ర):
గూడూరు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యేగా కొనసాగిన డాక్టర్ వరప్రసాదరావు శనివారం బిజెపి తీర్థం పుచ్చుకోవడం వెంటనే అనుకున్నది సాధించినట్లుగా తిరుపతి ఎంపీ అభ్యర్థిగా బిజెపి ఖరారు చేయడం ఆయన అనుచరుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి లు కలిసి మహాకూటమిగా ఏర్పడి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని 175అసెంబ్లీ స్థానాలు, 25 లోక సభ స్థానాల్లో రెండు లోకసభ స్థానాలు, 21 అసెంబ్లీ స్థానాలు జనసేన కు కేటాయించగా, ఆరు లోక సభ స్థానాలు, పది అసెంబ్లీ స్థానాలను బిజెపికి కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ లో బిజెపి ఆరు లోక సభ స్థానాలకు, పది అసెంబ్లీ స్థానాలకు అదివారం అభ్యర్థులను ప్రకటించారు. తిరుపతి ఎంపీగా డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావును బిజెపి అధిష్టానం పరిశీలించి గెలుపు ఖాయం అనే ఆలోచనతో ప్రకటించారు.వర ప్రసాద్ రావు ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో ఐఏఎస్ కు రాజీనామా చేసి 2009లో ప్రజారాజ్యం పార్టీ తరపున తిరుపతి ఎంపీగా పోటీ చేసి రాజకీయ అరంగేట్రం చేశారు. అనంతరం జరిగిన పరిణామాల్లో ప్రజారాజ్యం పార్టీ ని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి 2014 లో తిరుపతి ఎంపీగా, 2019లో గూడూరు ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విధానాల నచ్చక భారతీయ జనతా పార్టీ ఆశయాలకు ఆకర్షితుడునై పార్టీలు చేరానన్నారు. బిజెపి కేంద్ర ,రాష్ట్ర పార్టీల అధిష్టానం ఉమ్మడి పార్టీ తిరుపతి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. తిరుపతి ఎంపీగా భారీ మెజార్టీతో విజయం సాధించి రెండోసారి పార్లమెంట్ లో ప్రజావాణి వినిపిస్తానన్నారు. తిరుపతి పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఉమ్మడి పార్టీ నాయకుల,కార్యకర్తల కృషితో విజయం సాధిస్తానన్నారు. వరప్రసాద రావు గూడూరు ఎమ్మెల్యేగా, తిరుపతి ఎంపీగా అన్ని నియోజకవర్గాల్లో సుపరిచితుడుగా అన్ని వర్గాల్లో ఉన్నారు. ఆయన విజయం నల్లేరుపై నడకలాగా ఉంటుందని ఆయన అనుచరులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

నటనలో దిట్ట ప్రియమణి ఫ్యామిలీ మాన్ సీరిస్‌లో అద్భుత నటన

ఏ భాషలో నటించినా తన నేటివిటీ ఉన్నట్లుగా నటించే నటీమణుల్లో ప్రియమణి ఒకరు. ఎందరో పరభాషా నటీమణులు తెలుగు చిత్ర పరిశ్రమలోకి వచ్చారు, కానీ అందులో తెలుగు కొందరు మాత్రమే నేర్చుకున్నారు. కానీ తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం, హిందీ ఇన్ని భాషలు అతి సునాయాసంగా మాట్లాడుతూ, అన్ని భాషల్లో సినిమాలు చేస్తున్న నటి మాత్రం ఎవరైనా ఉంటే అది కేవలం ప్రియమణి మాత్రమే. టు తెలుగు సినిమాలే కాకుండా, అటు తమిళం, మలయాళం, హిందీ సినిమాలు కూడా అప్పుడప్పుడూ చేస్తూ తనకంటూ ఒక సుస్థిరమైన స్థానాన్ని ఏర్పరచుకున్న నటి ప్రియమణి. ఈమధ్యనే ఓటిటి లో కూడా తన ప్రతాపం చూపిస్తూ, అక్కడ కూడా పెద్ద విజయం సాధించారు అనే చెప్పాలి. మనోజ్ బాజ్ పేయి తో 'ఫ్యామిలీ మాన్' సిరీస్ లో తనదైన నటన చూపించి అందరినీ అబ్బుర పరచిన నటి ప్రియమణి. అందుకే అదే సిరీస్ రెండో సీజన్ లో కూడా ప్రియమణి కి మంచి ప్రాధాన్యమైన పాత్ర ఇచ్చారు దర్శకుడు రాజ్ డీకే లు. తెలుగులో ఆహా ఓటిటి ఛానెల్ 'భామా కలాపం' అనే సినిమాని ప్రియమణి ప్రధాన పాత్రలో తీశారు. అది విజయవంతం అయింది. దానికి సీక్వెల్ గా 'భామా కలాపం 2' అనే ఇంకో సినిమా కూడా ఈమధ్యనే విడుదల చేశారు. ఇది కూడా విజయవంతం అయింది. ఈ రెండు సినిమాలు కేవలం ప్రియమణి తన ప్రతిభతో విజయవంతం అయేట్టు చేయగలిగారు.గత నెలలో విడుదలైన 'ఆర్టికల్ 370' అనే సినిమాలో కూడా నటించి మెప్పించింది. అందులో ప్రధానమంత్రి కార్యాలయంలో పనిచేసే జాయింట్ సెక్రెటరీగా ప్రియమణి నటించింది. ఈ సినిమా థియేటర్స్ లో కూడా విడుదలైంది, మంచి పేరు తెచ్చి పెట్టింది. ఇది రాజకీయ నేపథ్యంలో తీసిన సినిమా. ఇప్పుడు 'మైదాన్' అనే హిందీ సినిమాలో కూడా చేస్తున్న ప్రియమణి, ఒక తమిళ సినిమా, కన్నడ సినిమా కూడా చేస్తోంది. ప్రముఖ నటి విద్యా బాలన్ కి ప్రియమణి కజిన్ అవుతుంది. అలాగే ప్రియమణి తెలుగు, తమిళం, ఇన్ని భాషలు మాట్లాడే నటులు చాలా అరుదుగా వుంటారు. అలాగే జాతీయ ఉత్తమ నటితో పాటు, తన నటనకి ఎన్నో అవార్డులు గెలుచుకున్న నటి ప్రియమణి.

ప్రియుడితో తాప్సీ రహస్య వివాహం

సౌత్, నార్త్ ఇండస్ట్రీల్రో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు సొట్టబుగ్గల సుందరి తాప్సీ పన్ను బాలీవుడ్‌లో కథానాయిక ప్రాధాన్యం ఉన్న పాత్రలకు ముందు వరుసలో ఉంటుంది. తెర బయట సైతం ధైర్యంగా తన అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తుంటుందన్న పేరుంది ఆమెకు. కాగా, తాజాగా ఈ పంజాబీ భామ పెళ్లి చేసుకున్నట్లు తెలుస్తోంది. తన లాంగ్‌టైమ్ బాయ్‌ఫ్రెండ్, డెన్మార్క్ బ్యాడ్మింటన్ ఆటగాడు మాథియాస్ బో ను రహస్యంగా పెళ్లాడినట్లు సమాచారం. మార్చి 23న ఉదయ్‌పూర్‌లో ఈ ప్రేమ జంట వివాహబంధంతో ఒక్కటైనట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మార్చి 20న ప్రీ వెడ్డింగ్ వేడుకలు జరిగినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అత్యంత సన్నిహితులు, బంధుమిత్రులు మాత్రమే వీరి వివాహానికి హాజరైనట్లు సమాచారం. త్వరలో ముంబైలో తమ స్నేహితులకు గ్రాండ్‌గా పార్టీ ఇవ్వనున్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. తాప్సీకి అత్యంత సన్నిహితులు షేర్ చేసిన ఫొటోలు వీరి పెళ్లి వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. తాప్సీ బెస్ట్ ఫ్రెండ్, ప్రొడ్యూసర్ కనిక, బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ఈ వివాహానికి హాజరైనట్లు తెలుస్తోంది. వారు షేర్ చేసిన కొన్ని ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరోవైపు పెళ్లి విషయంపై తాప్సీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. కాగా, మాథియాస్ బోతో తన ప్రేమ గురించి తాప్సీ ఇటీవలే బయట పెట్టిన విషయం తెలిసిందే.

ప్రియదర్శితో ఇంద్రగంటి సినిమా

రూప కొడువాయూర్ కథానాయిక

దర్శకుడు ఇంద్రగంటి మోహన కృష్ణ, నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ ముచ్చటగా మూడోసారి 'జెంటిల్ మన్', 'సమ్మోహనం' తరువాత ప్రియదర్శితో సినిమా చెయ్యడానికి పూనుకున్నారు. ఈ సినిమా లాంఛనంగా ప్రారంభం అయింది. తెలుగమ్మాయి రూప కొడువాయూర్ కథానాయిక.

ఇంద్రగంటి మోహన్ కృష్ణ తనకంటూ దర్శకుడిగా ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకున్నారు. సరిగ్గా 20 ఏళ్ల క్రితం 'గ్రహణం' అనే ఒక సినిమా తీసినప్పుడే అతని అభిరుచి, అతనికి సినిమా పట్ల వున్న మక్కువ, అతని సాహిత్య నేపథ్యం ఇవ్వన్నీ అర్థం అవుతాయి. నానిని నటుడిగా పరిచయం చేస్తూ ఇంద్రగంటి 2006లో తీసిన 'అష్ట చెమ్మ' మొదటి ఘన విజయం దర్శకుడిగా. ఆ తరువాత తీసిన 'గోల్కొండ హై స్కూల్', 'అంతకు మించి ఆ తరువాత' సినిమాలో విజయం సాధించటమే కాకుండా, ఇంద్రగంటిని ఒక ప్రత్యేక దర్శకుడిగా పేరు తీసుకొచ్చాయి. ఇంద్రగంటి ఏ సినిమా చేసినా అది చాలా క్లీన్ గా వుంది సకుటుంబంగా చూసే విధంగా ఉంటుంది. 'అమీ తుమీ', 'సమ్మోహనం' కూడా విజయం సాధించి ఇంద్రగంటి మంచి పేరు తీసుకొచ్చాయి. అయితే ఇంద్రగంటి చివరి రెండు సినిమాలు 'వి' (2020), 'ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి' (2022) బాక్స్ ఆఫీస్ దగ్గర అంతగా విజయం సాధించలేదు. ఇంద్రగంటి పెన్నుకు కొంచెం పదును తప్పింది అనే వ్యాఖ్యలు కూడా వచ్చాయి.

అయితే అవన్నీ తప్పు అని చెప్పడానికే ఇప్పుడు ఇంకో ప్రాజెక్ట్ కి శ్రీకారం చూట్టారు ఇంద్రగంటి. కథానాయకుడు ప్రియదర్శి, అతని పక్కన రూప కొడువాయూర్ కథానాయికగా నటిస్తోంది. ఇంతకు ముందు ఇంద్రగంటి, నాని కాంబినేషన్

లో 'జెంటిల్ మన్' (2016), ఇంద్రగంటి, సుధీర్ బాబుతో 'సమ్మోహనం' (2018) లాంటి విజయవంతమైన సినిమాలు చేసిన సంస్థ శ్రీదేవి మూవీ ఈ ఇంద్రగంటి, ప్రియదర్శి కాంబినేషన్ సినిమాని కూడా నిర్మిస్తోంది.

ఈ చిత్రం సోమవారం ఉదయం నిర్మాత సంస్థ కార్యాలయంలో పూజా కార్యక్రమాలతో ప్రారంభం అయింది. దేవుని పటాలపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ సతీమణి అనిత క్లాప్ ఇవ్వగా, దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ సతీమణి ఉమా మహేశ్వరి కెమెరా స్విచ్ ఆన్ చేసారు. ఈ సందర్భంగా నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, మా శ్రీదేవి మూవీస్ సంస్థకి ఆత్మీయుడు, నాకు అత్యంత సన్నిహితుడైన ప్రతిభాశాలి మోహనకృష్ణ ఇంద్రగంటి తో ఇంతకు ముందు 'జెంటిల్ మన్', 'సమ్మోహనం' చిత్రాలు తీసాం. ఇప్పుడు మళ్ళీ ముచ్చటగా మూడో సినిమా చేస్తున్నందుకు చాల సంతోషంగా ఉంది. 'బలగం' తో కథానాయకుడిగా ఎంతో పేరు తెచ్చుకున్న ప్రియదర్శికి ఇది యాప్ట్ స్క్రిప్ట్. తెలుగమ్మాయి రూప కొడువాయూర్ ఇందులో కథానాయికగా నటిస్తున్నారు.

కుటుంబ సభ్యులు అందరూ వీక్షించే విధంగా చక్కటి వినోదంతో పాటు మంచి భావోద్వేగాలకు కూడా అధిక ప్రాధాన్యం ఇచ్చామని చెపుతున్నారు. ఇప్పటి ట్రెండ్ లో జంధ్యాల గారు సినిమా చేస్తే ఎలా ఉంటుందో అలా ఉంటుందీ సినిమా. ఈ రోజు నుంచి హైదరాబాద్ లో చిత్రీకరణ మొదలయింది, అని తెలిపారు.

నటనలో దూసుకుపోతున్న శ్రీలీల

తెలుగునాట వరుస చిత్రాలతో దూసుకుపోతోంది కథానాయిక శ్రీలీల. తాజాగా చెన్నైలో ఓ కళాశాల వార్షికోత్సవానికి హీరో శివ కార్తికేయన్‌తో కలిసి శ్రీలీల గెస్ట్‌గా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టాలీవుడ్‌లో అగ్రభాగాన దూసుకుపోతున్న కథానాయిక శ్రీలీల. పూజా హెగ్డే,రష్మిక మందన్నా వంటి వారిని వెనక్కి నెట్టి తెలుగు నాట వరుస చిత్రాలతో దూసుకుపోతూ హయ్యెస్ట్ పేయిడ్ కథానాయికగా పేరు సంపాదించింది. సంక్రాతికి విడుదలైన గుంటూరు కారం సినిమాలో చివరి సారిగా కనిపించిన శ్రీలీల ప్రస్తుతం ఒక్క పవన్ కల్యాణ్‌తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో మాత్రమే నటిస్తోంది. తన డాక్టర్ కోర్స్ ÷నైల్ స్టేజస్‌లో ఉండడంతో సినిమాలకు కాస్త విరామం ప్రకటించింది. అడపాదడపా ఈ మధ్య ఎక్కువగా ప్రైవేట్

Printed and Published and Owned by Dr.K. HARINATH REDDY on behalf of Abhyudaya Publications, Cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool-518001, Kurnool Dist, Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool-518001, Kurnool Dist., Andhra